
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




బుధవారం డిసెంబర్ 3 2025 | సంపుటి :03 | సంచిక :153 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# పీఎంవో.. ఇక సేవాతీర్థ్

**ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాల పేర్లను మార్చారు.**



- వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్-1లోని ఒక భవనాన్ని సేవాతీర్థ్-1గా పిలుస్తారు.
- దీనిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారు.
- మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్-2 మరియు సేవాతీర్థ్-3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్ మరియు జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి.
- వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి, ప్రజాస్వామ్య పంథాలో పేర్లు పెడుతున్నట్టు తెలుస్తోంది.

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇకనుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా.. ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చింది.
రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను ఇకపై 'లోక్‌భవన్'గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. మిగతా రాష్ట్రాలు కూడా పేరు మార్చాలని కేంద్రం నుంచి సూచనలు వచ్చాయి.

మిగతాది 2లో

## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం.. 9న లోక్‌సభలో డిబేట్!



మిగతాది 2లో

- పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా, తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.
- ఆందోళనల కారణంగా తొలిరోజు లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. రాజ్యసభలోనూ ఇదే అంశంపై విపక్షం పట్టుబట్టి వాకౌట్ చేసింది.
- రెండో రోజు సమావేశాల్లో కూడా విపక్షాలు ఆందోళనకు దిగడంతో, స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు.

## మానవబాంబు అంటూ బెదిరింపు..

**హైదరాబాద్ వస్తోన్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్**



- అధికారులు అప్రమత్తమై, విమానాన్ని ముంబైకి దారి మళ్లించి అత్యవసరంగా దింపారు.
- విమానంతో సహా ప్రయాణికులను ఐసోలేషన్ ప్రాంతానికి తరలించి, ముమ్మర తనిఖీలు చేపట్టారు.
- ప్రయాణికుల పరిస్థితి: ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు ప్రకటించారు.
- దర్యాప్తు: ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. ప్రయాణికుల సంఖ్య తెలియాల్సి ఉంది.

మిగతాది 2లో

## వైకాపా హయాంలో ఒక్క తట్ట మట్టి వేశారా?: నిమ్మల



2 లో

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!



2 లో

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని..

2లో..




- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పిసిసి సమావేశంలో సిఎం రేవంత్ కీలక ప్రసంగం

## మహేశ్వరంలో రూ.8వేల కోట్లతో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీ: మంత్రి శ్రీధర్‌బాబు



2 లో

## 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ డీజీపీ




2 లో

# తెలంగాణ రాజ్‌భవన్.. ఇక 'లోక్ భవన్'




హైదరాబాద్: తెలంగాణ రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మారుస్తూ రాష్ట్రప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేసింది. అన్ని రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వలసవాద వాసనలను తుడిచిపెట్టేందుకు..రాజ్‌భవన్, రాజ్ నివాస్‌ల పేర్లను లోక్‌భవన్, లోక్‌నివాస్‌లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లకు సూచిస్తూ ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రాసిన లేఖకు అనుగుణంగా చాలా రాష్ట్రాల్లో చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్, తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌లుగా మార్చారు. ఇప్పుడు ఆ జాబితాలో తెలంగాణ కూడా చేరింది.

# ఏపీలో 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు..

## అమిత్ షాకు వివరించిన మంత్రి లోకేశ్

**ఏపీలో మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి నివేదిక అందజేశారు.**



మిగతాది 2లో

# ఫుడ్ పాయిజన్..

## 15 మంది విద్యార్థులకు అస్వస్థత..

### ఒకరి పరిస్థితి విషమం

కృష్ణవేణి చౌక్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.



2 లో

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!



2 లో

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి
లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరిలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన డిసెంబర్‌లో జరుగుతుందని వెల్లడించారు. మరోవైపు రాష్ట్రానికి బుల్లెట్ ట్రైన్ ఎందుకు ఇవ్వడం లేదని మోదీని ప్రశ్నిస్తానని, ఇస్తే.. ప్రజలకి మంచిది, ఇవ్వకపోతే తెలంగాణ ప్రజల రియాక్షన్ బీజేపీ చూస్తుందని వ్యాఖ్యానించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడుతూ.. రాజకీయాల్లో కాళ్లకు కట్టెలు పెట్టడం సహజం. కానీ అక్కడే ఆగిపోవద్దు, ముందుకు సాగాలని కార్యకర్తలకు హితబోధ చేశారు. తాను సీఎం అయ్యేముందు కొంతమంది పై కోపం ఉన్నా, ఇప్పుడు పనిపై దృష్టి పెట్టి సైలెంట్‌గా ముందుకు సాగుతున్నానని చెప్పారు. కాంగ్రెస్‌లో విభిన్న మనస్తత్వాలు ఉన్నప్పటికీ, మంచి అభిప్రాయం, మంచి ఉద్దేశాలు మాత్రం ఏకంగా ఉండాలని సూచించారు. ఇక చివరలో.. రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత మనదే. నేను సీఎం కావచ్చు, కానీ ఆ పదవులు పొందడం నిజమైన కష్టమే. ఆ విలువ మీకు తెలుసు. అందరం కలిసే పని చేసినప్పుడే కాంగ్రెస్ బలపడుతుందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వైకుంఠ ద్వార దర్శనం.. తొలి 3 రోజులకు 1.76లక్షల టోకెన్లు జారీ



తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు ఈ-డిప్ ద్వారా తితిదే టోకెన్లు కేటాయించింది. వైకుంఠ ఏకాదశి తొలి 3 రోజుల దర్శన టోకెన్ల కోసం 25,72,111 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ-డిప్ ద్వారా 1.76లక్షల టోకెన్లను జారీ చేసినట్టు తితిదే మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.

ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 8,71,340 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. ఈ-డిప్ ద్వారా 57వేల మందికి టోకెన్ల కేటాయింపు

ఈనెల 31న దర్శనానికి 8,52,404 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 64వేల మందికి కేటాయింపు

జనవరి 1న దర్శనానికి 8,48,367 మంది రిజిస్ట్రేషన్.. 55వేల మందికి కేటాయింపు

వైకుంఠ ద్వార దర్శనాల్లో తొలి 3 రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనాలు రద్దు

ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా అన్ని రకాల సిఫార్సు దర్శనాలు రద్దు

వైకుంఠ ఏకాదశి రోజున 70వేల మందికి దర్శన ఏర్పాట్లు చేసిన తితిదే

గంటకు 4,300 మందికి దర్శనం చేయించేందుకు ఏర్పాట్లు

ఈనెల 30న (వైకుంఠ ఏకాదశి) 20 గంటల దర్శన సమయం

ఈనెల 30న సామాన్యులకు 15.15 గంటలు, వీఐపీలకు 4.45 గంటలు కేటాయింపు

# వైకాపా హయాంలో ఒక్క తట్ట మట్టి వేశారా?: నిమ్మల

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: వైకాపా ప్రభుత్వంలో ఒక్క తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. రాయలసీమ జీవనాడి హంద్రీనీవాకు ఐదేళ్ల జగన్ పాలనలో చేసిందేమీ లేదని అన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి ఏడాదిలోనే హంద్రీనీవాకు రూ.3,869 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. " ఐదేళ్లలో మీరు చేయలేని పనిని ఒక్క ఏడాదిలో మేం చేశాం. మండు వేసవిలోనూ రాయలసీమలో జలాశయాలు జలకళతో ఉట్టిపడుతున్నాయి. రాయలసీమ బిడ్డలు పూజలు చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు" అని అన్నారు.

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమల్లెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

# ఫుడ్ పాయిజన్.. 15 మంది విద్యార్థులకు అస్వస్థత..

మొదటి పేజీ తరువాయి

వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఇవాళ ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమల్లెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

## ఏపీలో 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఏపీలో మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి నివేదిక అందజేశారు. పార్లమెంట్ హాల్‌లోని అమిత్ షా ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో లోకేశ్, అనితతోపాటు తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. మొంథా తుపాను వల్ల ఏపీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మొత్తం 3,109 గ్రామాలు తుపాను వల్ల ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా ఏపీ ప్రభుత్వం తరఫున రూ.3 వేలు అందించామని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, రోడ్లు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1302 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వివరించారు. మొత్తం రూ.6,352 కోట్ల నష్టంలో ఎన్డీఆర్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.902 కోట్లు అవసరమన్నారు. తుపాను నష్టంపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని అమిత్ షాకు లోకేశ్ తెలిపారు. అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిశారు. మొంథా తుపాను నష్టంపై నివేదిక అందజేశారు. పరిహారం త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## రూ.4.14కోట్ల బీమా సొమ్ము కోసం అన్నను చంపిన తమ్ముడు

ఇదో కిరాతకుడైన తమ్ముడి దురాఘతం. చేసిన అప్పులు తీర్చడానికి సొంత అన్ననే అంతమొందించిన దారుణ ఘటన కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో జరిగింది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వెల్లడించిన వివరాల మేరకు రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి నరేశ్ మూడేళ్ల క్రితం రెండు టిప్పర్‌లు కొనుగోలు చేశాడు. వాటిని అద్దెకిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో.. కొన్నాళ్లుగా వ్యాపారం సరిగ్గా సాగకపోవడంతో అప్పులు చేశాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాడు. తెలిసినవారి దగ్గర అప్పులు చేశాడు. దీంతోపాటు షేర్ మార్కెట్లోనూ పెట్టుబడి పెట్టి నష్టపోయాడు. ఇలా రూ.1.50 కోట్ల వరకు ఇతరులకు బాకీ పడ్డాడు. అప్పుల బాధలు అధికమవడంతో.. తనతోపాటు ఇంట్లోనే ఉంటున్న అవివాహితుడైన అన్న మామిడి వెంకటేశ్(37)ను చంపాలని ప్రణాళిక రూపొందించుకున్నాడు. మానసికంగా పరిపక్వత లేని అన్నను ప్రణాళిక ప్రకారం హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని విఫలమై పోలీసులకు చిక్కాడు.

బీమా ప్రీమియం చెల్లించి..

తన అప్పులు తీర్చడానికి మానసికంగా సరిగాలేని అన్న ప్రాణాల్నే పణంగా పెట్టాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం రెండు నెలల కిందటి నుంచి అన్న వెంకటేశ్ పేరుపైన నాలుగు ప్రైవేటు బీమా సంస్థలతోపాటు ప్రభుత్వ బీమా సంస్థల నుంచి వేర్వేరుగా రూ.4.14కోట్లకు బీమా పాలసీలు తీసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ప్రీమియాన్ని చెల్లించాడు. అయితే అదను చూసి అన్నను చంపాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే నముండ్ల రాకేశ్ అనే వ్యక్తి తనకు చెల్లించాల్సిన రూ.7లక్షల కోసం నరేశ్‌పైన ఒత్తిడి పెంచాడు. దీంతో తన అన్నని ప్రణాళిక ప్రకారం చంపుతున్నానని సహకరిస్తే ఇవ్వాల్సిన రూ.7లక్షలకు అదనంగా రూ.13లక్షలు కలిపి ఇస్తానని రాకేశ్‌ను ఒప్పించాడు. అన్న వెంకటేశ్ పేరిట కోట్లాది రూపాయల బీమా సొమ్మువస్తుందని, ఆ డబ్బు ఇస్తానని చెప్పి.. ఇందుకోసం రోడ్డు ప్రమాదంలో అన్నను చంపుదామని నిర్ణయించుకున్నారు.

# పీఎంవో.. ఇక సేవాతీర్థ్

మొదటి పేజీ తరువాయి

వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్టు సమాచారం.

భాజపా తరఫున 'సోనియా గాంధీ'.. కేరళ స్థానిక ఎన్నికల్లో విచిత్రం..

సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలను న్యూ ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లోకి మార్చనున్నారు. వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్-1లో ఒక భవనాన్ని సేవాతీర్థ్-1గా పిలవనున్నారు. దానిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్-2, సేవాతీర్థ్-3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి. ఇప్పటికే ఎన్‌క్లేవ్‌లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం.. 9న లోక్‌సభలో డిబేట్!

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మంగళవారం సమావేశమైన అనంతరం కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరంపై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరగనున్నట్లు తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు ప్రభుత్వం విముఖం కాదని, కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదని అధికారపక్షం పేర్కొంది.

**భాజపా తరఫున 'సోనియా గాంధీ'.. కేరళ స్థానిక ఎన్నికల్లో విచిత్రం..రో**

రెండోరోజు సమావేశాల్లోనూ ఇవే అంశాలపై విపక్షాలు ఆందోళనకు దిగడంతో స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికార పక్షం చర్చకు అంగీకరించింది. అయితే, ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా.. ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనున్నట్లు తెలుస్తోంది.

## మానవబాంబు అంటూ బెదిరింపు..

మొదటి పేజీ తరువాయి

మానవబాంబు ఉందంటూ బెదిరింపు రావడంతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. కువైట్ నుంచి హైదరాబాద్ వస్తోన్న విమానంలో ఈ భయానక ఘటన చోటుచేసుకుంది. దాంతో అధికారులు విమానాన్ని ముంబయికి దారి మళ్లించారు. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కువైట్ నుంచి వస్తోన్న ఇండిగో విమానం మంగళవారం హైదరాబాద్‌లో ల్యాండ్ కావాల్సిఉంది. అది రావడానికి ముందు హైదరాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. విమానంలో మానవబాంబు ఉందని ఆ మెయిల్ పంపిన దుండగులు బెదిరించారు. దాంతో అప్రమత్తమైన అధికారులు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా విమానాన్ని దారి మళ్లించి, ముంబయిలో అత్యవసరంగా దింపారు. తర్వాత విమానంతో సహా ప్రయాణికులను ఐసోలేషన్ ప్రాంతానికి తరలించి, ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల సంఖ్య తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

## పీఎం కుసుమ్.. రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి: చంద్రబాబు

అమరావతి: విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. "విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు.

## మహేశ్వరంలో రూ.8వేల కోట్లతో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీ: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీని జేఎస్‌డబ్ల్యూ కంపెనీ ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వకారణమని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జెఎస్‌డబ్ల్యూ డ్రోన్ కంపెనీ ఏర్పాటుకు పార్థ జిందాల్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్‌బాబు (%బాతీఅస్థ్రుతీఝఎబ%) మాట్లాడుతూ..రూ.8వేల కోట్ల అంచనా వ్యయంతో దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఫెసిలిటీతో మహేశ్వరంలో భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. అనేక రాష్ట్రాలు ఆహ్వానించినప్పటికీ జేఎస్‌డబ్ల్యూ సంస్థ తెలంగాణను ఎంచుకోవడం రాష్ట్ర పారిశ్రామిక విధానం బలాన్ని చాటుతుందని తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్ ద్వారా మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయని, రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వివరించారు.

## 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ డీజీపీ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మన అప్రమత్తతే సైబర్ నేరాల బారిన పడకుండా కాపాడుతుందని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాలపై అవగాహనకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఆరు వారాలపాటు ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పేద, ధనిక తేడా లేకుండా అందరూ సైబర్ నేరాలకు గురవుతున్నారని చెప్పారు. అత్యాశ వల్లే చాలా మంది నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా గతేడాది సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో తగ్గాయని చెప్పారు.

# గాంధీభవన్ లో టీపీసీసీ కార్యనిర్వాహక సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంగళవారం రోజు జరిగిన టీపీసీసీ కార్యకనిర్వహక సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం పార్టీ సంస్థాగత నిర్మాణం, స్థానిక సంస్థల ఎలక్షన్స్ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నటరాజన్ మీనాక్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని , స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసి ఫలితం ఆశించకుండా ఉంటేనే తగిన గుర్తింపు వస్తుందని నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. అణగారిన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పాటుపడుతున్నారని తెలిపారు.

# నిర్మాణంలో ఉన్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నో త్వరితగతిన పూర్తి చేయండి... కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఆల్విన్ ఆల్విన్ కాలనీ డివిజన్లో జరుగుతున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను వేకవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందివాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రెండు కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న మొదటి అంతస్తు స్లాబు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా మొదటి అంతస్తు స్లాబు నిర్మాణాన్ని నాణ్యతప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేసారు. ఫంక్షన్ హల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్ ,చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏవిబిపురం అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు భిక్ష కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లిలోని ఏవీబి పురంలో గల శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే మంగళవారం బిక్ష పెట్టినటువంటి దాతలు ఏ. వాసు,డి. నాగరాజు, ఏ. పాపారావులు కుటుంబ సభ్యులతో భక్తులకు స్వాములకు భిక్ష ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాకులు దాతలను ఘనంగా సన్మానించి వాళ్ళు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాం అని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నాయకులు ప్రయత్నించాలి... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నాయకులు ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి వాటిని పరిష్కరించి ప్రజలకు చేరువ కావాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సూచించారు. కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము సంతోష్, సయ్యద్ అయాన్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కూకట్పల్లి పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్లో కేక్ కట్ చేసి రమేష్ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా దృష్టి సాధించినప్పుడే ప్రజల్లో తమ పార్టీపై పూర్తి విశ్వాసం కలుగుతుందని తెలియజేశారు.

# రూ.50 వేలు ఎక్స్గ్రేషియా అందజేసిన ఎమ్మెల్యే



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/ముకుందవరం):**

ఎంజిఎన్ఆర్జిఎస్ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉపాధి హామీ పని చేస్తూ మృతి చెందిన కరుకూరి రంగారావు కుటుంబ సభ్యులకు రూ.50 వేలు ఎక్స్గ్రేషియా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు.మంగళవారం రంగంపేట మండలం వెంకటాపురం లో ముకుందవరం కు చెందిన మృతుడు గంగారావు కుటుంబ సభ్యులకు ఎక్స్గ్రేసియా ఎమ్మెల్యే నల్లమిల్లి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలందించిన పలువురుని సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/బిక్కవోలు):**

బిక్కవోలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం మంగళవారం సుబ్రహ్మణ్య షష్టి విజయవంతంగా నిర్వహించి విశిష్ట సేవలు అందించిన రెవెన్యూ,పోలీస్, దేవదాయ శాఖ, బిక్కవోలు పంచాయతీ సిబ్బందిని, ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు, కూటమి

# అత్యున్నత ఆదర్శాలకు కట్టుబడి ఉన్నత లక్ష్యాలు సాధించాలి అనుపమా నందజీ మహారాజ్




**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా ప్రతినిధి (అనపర్తి):**

విద్యార్థులు దేశమంతా గర్వించే విధంగా బావి భారత పౌరులుగా ఎదగాలని, అత్యున్నత ఆదర్శాలకు కట్టుబడి ఉన్నత లక్ష్యాలు సాధించాలని కడప రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి అనుపానంద జీ మహారాజ్ అన్నారు. మంగళవారం అనపర్తి జిబిఆర్ విద్యాసంస్థల సమావేశ మందిరంలో అనపర్తి శ్రీ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస సదస్సు- 2025 కార్యక్రమంలో స్వామిజీ ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అనుపమా నందజీ మహారాజ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సేవా ధర్మాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం ప్రతినిధి స్వామి సేవ్యానందజీ మహారాజ్ మాట్లాడుతూ ప్రతి జీవులో భగవంతుడు ఉన్నాడని సాటి మనిషికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్టేనని పేర్కొన్నారు. కాగా రెండవ రోజు సదస్సుకు అనపర్తి జిబిఆర్ డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు 300 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి (బుల్లి తమ్ము), తేతలి సుందర రామారెడ్డి, సమితి కార్యదర్శులు మల్లిడి వెంకటరెడ్డి (లెఫ్ట్), తాడి చంద్రశేఖర్ రెడ్డి, సమితి ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పెద్ద అబ్బాయి రెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యులు దుర్గాప్రసాద్, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్



**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 2,:**

మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తనిఖీ చేశారు. మంగళవారం ఆయన తాండూరు మండలం కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలనీ కోరారు. సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలయిన తాండూర్, అచలాపూర్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు ఎన్నికల నియమావళి ప్రకారం ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని, ఎవరైనా అట్టి నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబమని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే వీడియోలను తీసి పెట్టరాదని, అలాంటివి మా దృష్టికి వస్తే గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనలు సూచ తప్పకుండా పాటించాలని పునరుద్ఘాటించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు ఎన్నికల కోడ్ నిబంధనలు అమలులో ఉంటాయన్నారు. ఈ కోడ్ ను ఉల్లంఘించకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తమ సిబ్బందికి సహకరించాలన్నారు. స్వేచ్ఛాయుత పద్ధతిలో ప్రతి ఒక్కరు ఓటు వేయాలని పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. 100% పోలింగ్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య, స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ పాల్గొన్నారు

# కొమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలిగా నియామక పత్రం అందుకున్న ఆత్రం సుగుణక్క







**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 2:**

ఆసిఫాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం హైదరాబాదులోని గాంధీ భవన్లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన సుగుణక్కకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా అధికారిక నియామక పత్రం అందజేశారు.ఈ సందర్బంగా సుగుణక్క మాట్లాడుతూ..పార్టీ కేంద్ర నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు. డీసీసీ అధ్యక్షురాలిగా నాకు వచ్చిన ఈ బాధ్యతను శ్రద్ధగా, నిజాయితీగా నిర్వర్తిస్తాను. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం జిల్లా వ్యాప్తంగా నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోతూ ముందుకు సాగుతాను. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సమన్వయంతో కృషి చేస్తామని అన్నారు.

# అక్రమంగా గోవులను కబేలాకు తరలిస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలని

## - కూకట్పల్లి సిఐకి ఫిర్యాదు చేసిన బిజెపి శ్రేణులు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయ నగర్ ఎల్లమ్మ చెరువును కేంద్రంగా చేసుకొని గోవులను కబేలాలకు తరలిస్తున్నారని ముఠాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కూకట్పల్లి బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు కూకట్పల్లి సిఐకి ఫిర్యాదు చేశారు. జయ నగర్ కు ఆనుకొని ఉన్న ఎల్లమ్మ చెరువు కేంద్రంగా చేసుకొని కొంతమంది గంగిరెద్దుల మాదిరి ముసుగు వేసుకొని గోవుల వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఎల్లమ్మ చెరువు ఎఫ్ కే ఎల్ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆవులను గోవులను మాయం చేస్తూ రాత్రికి రాత్రి కబేలాలకు తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక్కడి పరిసర ప్రాంతాల్లో ఉన్న గోశాలల నుండి ఆవులు దూడలు మాయమవుతున్నాయని తీరా యజమానులు వచ్చి ఇక్కడ చూస్తే దాదాపు 40 కి పైగా ఆవులు దూడలు ఎల్లమ్మ చెరువు ఎఫ్ టి ఎల్ స్థలంలో కనిపించాయని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారిలో మాధవరం కాంతారావుతో పాటు వీరమల్ల కేశవరావు, వంశీ రెడ్డి, జి శ్రీకర రావు, పవన్ రావు, నర్సింగరావు, రేపన్ రాజు, శివకుమార్ తదితరులు ఉన్నారు.

# కుంటి సాకులతో కూల్చివేతల కాలయాపన

- గాజులరామారంలో అడ్డగోలుగా నిర్మాణాలు
- సెటిల్మెంట్ దందాకు తెరతీసిన టౌన్ ప్లానింగ్
- జోరుగా కొనసాగుతున్న అక్రమ కట్టడాలకు కట్టడి లేదా?
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని డిప్యూటీ కమిషనర్
- చర్యలకు ముందుకురాని టౌన్ ప్లానింగ్ విభాగం
- నోటీసులతో తాత్సరం... ఆపై సెటిల్మెంట్ల వ్యవహారం
- ఆకాశమే హద్దుగా బరితెగించి భవన నిర్మాణాలు
- నిర్మాణదారులకు అండగా అధికారయంత్రాంగం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిస్తున్న అధికారులు




**కుత్బుల్లాపూర్,తెలుగు వెలుగు.**
నా చేయకూడదు అనుకున్నప్పుడు సాకులు వెతకడం సహజం.. ఏదైనా చేయాలని సంకల్పిస్తే ఎన్ని అడ్డంకులు ఉన్నా అధిగమించి సాధించడం సహజం.. అయితే అక్కడ అధికారులకు ఏమాత్రం అలా చేయడం ఇష్టం లేదు. అయినా కూడా ఒత్తిడి చేస్తే కుంటి సాకులు వెతుకుతూ కాలయాపన చేస్తున్న వైనం వెలుగుచూసింది. అది కూకట్ పల్లి జోన్ గాజులరామారం సర్కిల్ గాజులరామారం డివిజన్ పరిధిలో జోరుగా సాగుతున్న అక్రమ కట్టడాలను కట్టడి చేయాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని స్పష్టం అవుతుంది.
గాజులరామారంలో అడ్డగోలుగా నిర్మాణాలు
గాజులరామారంలో అడ్డగోలుగా నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని ప్రధానంగా మహాదేవపుర

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే జారె





**02.12.2025 – మంగళవారం**
డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి కొత్తగూడెం విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు హృదయపూర్వక స్వాగతం తెలిపారు విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడగా యూనివర్సిటీ ఏర్పాటుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్య పరిశోధన రంగాల్లో ముందడుగు పడుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాసభలో సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రజలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు ఈ సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధి విద్యా అవకాశాల విస్తరణ యువతకు ఉపాధి అవకాశాల పెంపు స్థానిక సంస్థల ఎన్నికలు వంటి అంశాలను వివరించారు.

# సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యపై ఆగ్రహం

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు బంద్**
ప్రజానాట్యమండలి నెల్లూరు రూరల్ కార్యదర్శి, సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యను నిరసిస్తూ నెల్లూరు నగరంలో సిపిఎం, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బంద్ ప్రశాంతంగా సాగింది. స్థానిక గాంధీ బొమ్మ వద్ద గంజాయి డ్రగ్స్, మహమ్మారి దిష్టిబొమ్మను సిపిఎం నేతలు కార్యకర్తలు దహనం చేశారు. గంజాయిని తరిమికొట్టాలని ఈ సందర్భంగా వారి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలో పలు స్కూల్స్ యాజమాన్యాలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి. సిపిఎం పిలుపు మేరకు జరుగుతున్న ఈ బంద్‌కు వైసిపి, టిడిపి, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూడెమొక్రసీ, బిఎస్పి, ఇసికె, ఎంఆర్పిఎస్‌తో పాటు దళిత సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. నెల్లూరులో స్థానిక గాంధీబొమ్మ నుంచి విఆర్సి, మద్రాసు బస్టాండ్ మీదుగా ఆర్‌టిసి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు. బంద్ లో సిపిఎం ,సిపిఐ, సిపిఎంఎల్ ,న్యూ డెమోక్రసీ, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. వైసిపి, టిడిపి నాయకులు పాల్గొనకుండా మద్దతు ప్రకటించారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసుని అరెస్ట్ చేసి, వెంటనే విడుదల చేశారు. స్కూల్లు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు.

# పెంచలయ్య హత్య దారుణం

**– కఠిన చర్యలు తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక డిమాండ్**

**తెలుగు వెలుగు అమరావతి,డిసెంబర్ 2**
నెల్లూరు జిల్లా ప్రజానాట్య మండలి కళాకారుడు కే పెంచలయ్యపై గంజాయి మాఫియా దాడి చేసి హత్య చేయడాన్ని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు కే యస్ లక్ష్మణరావు(మాజీ ఎమ్మెల్సీ) తవ్వా సురేష్, మద్యపానం, డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్.సూర్యనారాయణలు ఖండించారు. పెంచలయ్యను హత్య గావించిన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. గంజాయి, మత్తుమందులకు బానిసలై అనేకమంది విద్యార్థులు, యువత చదువులు, భవిష్యత్ ను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఉద్యమించి, ప్రాణాలర్పించిన పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం భద్రతా, భరోసా కల్పించాలని వారు కోరారు. ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా మద్యపానం, డ్రగ్స్ పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని లక్ష్మణరావు, సురేష్, సూర్యనారాయణలు కోరారు.

# రైతుల అభ్యున్నతికి కేంద్రం కీలక చర్యలు చేపట్టాలి

» పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య
» రైతులకు కేంద్రం మరింత మద్దతు అందించాలి ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**
తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయ సంబంధిత పథకాల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, కేంద్ర నిధుల వినియోగంపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని కోరుతూ.. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. రైతుల సమస్యలను తాను పార్లమెంట్ వేదికగా నిరంతరం ప్రస్తావిస్తానని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమాధానం ఇచ్చారు.

**కీలక పంటలకు ఎం ఎస్ పి – వరంగల్‌లో భారీ సేకరణ**
2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలలో సాధారణ వరి ?2,369, మధ్యస్థరకం పత్తి ?7,710 క్వింటాల్‌కు నిర్ణయించబడినట్లు తెలిపారు. 2024%-%25లో వరంగల్ జిల్లాలో 2.95 లక్షల బేళ్ల పత్తి, 15.56 లక్షల టన్నుల వరి సేకరణ జరగడం రైతులకు నేరుగా ఆదాయ భద్రత కల్పించిందని పేర్కొన్నారు.

**పీ కే వీ వై కింద నీటిపారుదల పురోగతి**
'పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకంతో దేశవ్యాప్తంగా 106.75 లక్షల హెక్టార్లలో సూక్ష్మ నీటిపారుదల అమలు చేయబడిందని, చిన్న రైతులకు 55% వరకు సబ్సిడీ అందుతోందని తెలిపారు. ఏఐబిపి కింద 2016 తర్వాత 70 ప్రాజెక్టులు పూర్తికాగా, 29.22 లక్షల హెక్టార్ల సాగు సామర్థ్యం పెరిగిందని తెలిపారు. హర్ ఖేత్ కో పాని ద్వారా 22.21 లక్షల హెక్టార్లలో కమాండ్ ఏరియా అభివృద్ధి జరిగిందన్నారు.

**పీ కే వీ వై కింద భారీ బీమా క్లెయిమ్‌లు**
2024%-%25 సంవత్సరంలో ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన (పీ కే వీ వై) ద్వారా ?12,256 కోట్ల పరిహారం రైతులకు అందించినట్లు, 622 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమి బీమా కవరేజిలో ఉండగా 1,514 లక్షల మంది రైతులు లబ్ధిపొందినట్లు మంత్రి ప్రస్తావించారు.

**సేంద్రీయ వ్యవసాయానికి పీ కే వీ వై తో మద్దతు**
పరంపరాగత్ కృషి వికాస్ యోజన (పీ కే వీ వై) కింద ఇప్పటివరకు 16.90 లక్షల హెక్టార్లలో సేంద్రీయ సాగు ప్రోత్సహించబడిందని, 28.24 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారని, మూడు సంవత్సరాలకు హెక్టారుకు ?31,500 సహాయం ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అయితే వరంగల్ ప్రాంతానికి అనుగుణంగా రైతులకు అందించే పథకాల అమలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. రైతుల కోసం నా పోరాటం కొనసాగుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# టీబీ నియంత్రణ కు స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువ గా నిర్వహించాలి

» కలెక్టరేట్ లో పట్టణ ఆరోగ్య కేంద్రాలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్








**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**
టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పట్టణ పరిధిలోని బోడగుట్ట, సోమిడి వడ్డేపల్లి, లష్కర్ సింగారం, పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హసన్ పర్తి, కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.
జిల్లాలో 1,98,000 ప్రభావిత గ్రూపులకు చెందిన వారిని పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించవలసి ఉండగా1,30,049 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. స్క్రీనింగ్ తక్కువగా నిర్వహించిన వడ్డేపల్లి, లష్కర్ సింగారం , కడిపికొండ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను ఇందుకు గల కారణాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా ఈ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో టీబీ నియంత్రణ కార్యక్రమాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దానికి అనుగుణంగా స్క్రీనింగ్, ఎక్స్ రే, నాట్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన మొబైల్ ఎక్స్ రే మిషన్ ను పరిశీలించి ప్రణాళిక ప్రకారం ఎక్కడైతే ఎక్స్ రే పరీక్షలు తక్కువగా నిర్వహించారో అక్కడి ప్రజలకు అవగాహన కల్పించి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ బాగానే చేస్తున్నప్పటికీ పట్టణ పరిధిలో మాత్రం చాలా తక్కువగా ఉందని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కూడా స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బంది, వనరులతో టిబి ముక్త్ భారత్ ,ఎన్సిడి, మాతా శిశు సంక్షేమంతో పాటు ఇతర అన్ని ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలను సాధించాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య టీబీ ముక్త్ భారత్, గర్భిణీ స్త్రీల నమోదు , ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉన్న ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశాలవారీగా సమీక్షించి కారణాలను తెలుసుకొని వాటిని అధిగమించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. 100 శాతం ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగడానికి ప్రోత్సహించిన ఆరుగురు ఆశాలను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, పీవోడిటి డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో వి అశోక్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్యాయం జరిగిన వారికి అండగా బీఆర్ఎస్ లీగల్ సెల్

» తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల కృషి మరవలేనిది
» మాజీ ఎంపీ, బోయినపల్లి వినోద్ కుమార్ రావు
» బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**
ప్రజా సమస్యలపై పోరాడుతున్న క్రమంలో.. పార్టీ శ్రేణులు, నాయకులపై కేసులు అయితే.. బిఆర్ఎస్ లీగల్ సెల్ అండగా ఉండి కాపాడుకుంటుందని మాజీ ఎంపీ, సీనియర్ న్యాయవాది బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం కేసీఆర్ దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా 4వ రోజు తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర అనే అంశంపై మంగళవారం రోజున బాల సముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో న్యాయవాదుల తో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, బోయినపల్లి వినోద్ కుమార్ రావు మాట్లాడుతూ.. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని నాడు న్యాయవాదులు ముందుండి కొట్లాడారు. ఉద్యమ సమయంలో న్యాయవాదులు ఉద్యమకారుల తరపున కేసులు వాదించి తెలంగాణ ఉద్యమానికి చేదోడు వాదోడుగా నిలిచారన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో కోర్టు ఆవరణలో సైతం ఉద్యమాలు నడిపిన ఘనత న్యాయవాదులకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణలో న్యాయవాదుల సంక్షేమానికి నిధులు, నూతన కోర్టుల ఏర్పాటు, కోర్టుల్లో మౌలిక వసతులను కల్పించారని, న్యాయవాద వృత్తి నుంచి వచ్చిన నాలాంటి ఎందరికో కేసీఆర్ రాజకీయ అవకాశాలు సైతం ఇచ్చారని, ఉద్యమ స్ఫూర్తితోనే రానున్న 3 ఏళ్లు బీఆర్ఎస్‌కు అండగా న్యాయవాదులు ఉండాలన్నారు. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పోరాటం గొప్పదని, ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయవాదులు నాడు ఉమ్మడి రాష్ట్రంలోని అందరు న్యాయవాదుల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట స్ఫూర్తిని రగిలించారు. తెలంగాణ ఉద్యమకారుల తరపున వాదనలు, తప్పుడు కేసులపై కొట్లాడి తెలంగాణ ఉద్యమాన్ని బతికించారు. గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ శ్రేణులపై నమోదవుతున్న తప్పుడు కేసులను కోర్టుల్లో వాదించి, గెలిచి.. కాంగ్రెస్ కుట్రలను ఛేదిస్తున్నారు. ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణను పెంచుతున్నారు. లగచర్ల రైతులు, ఫార్మా రైతులు, ట్రిపుల్ ఆర్ బాధితులు, హైడ్రా బాధితులు, తెలంగాణలో కాంగ్రెస్ ఏ వర్గానికి అన్యాయం చేసిన వారు బీఆర్ఎస్ పార్టీనే ఆశ్రయిస్తున్నారు. వారి తరపున బీఆర్ఎస్ పార్టీ, మన లీగల్ సెల్ పోరాడుతోందని, బీఆర్ఎస్ లీగల్ సెల్ పార్టీని, పార్టీని నమ్ముకొని పని చేస్తున్న కార్యకర్తలను తప్పుడు కేసుల నుంచి కాపాడుతోందని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ వంటి వారిపై తప్పుడు కేసులు నమోదు అయితే కోర్టుల్లో వాదనలు వినిపించి కాపాడుతోందని, న్యాయవాదులు నాడు రాష్ట్ర సాధనలో... నేడు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ, నాయకులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల బీఆర్ఎస్ లీగల్ సెల్ గౌరవ అధ్యక్షులు సహోదర్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, శ్యామ్ సుందర్, లీగల సెల్ బాధ్యులు శివ రాజ్, నాయిని రవి, శ్రీరామ్ కిరణ్, అంజయ్య గౌడ్, వసంత్ యాదవ్, వేణు పటేల్, అరుణ, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్ లో కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలి

» బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**
బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్ లో కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలని బీసీ జేఏసీ కో ఆర్డినేటర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ బిల్లుపై చర్చించకుంటే పార్లమెంట్ సభ్యుల ఇండ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 46 జీవోను సవరించాలని బీసీ కమిషన్ చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. న్యాయబద్ధ సంస్థ అయిన బీసీ కమిషన్ సూచనలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం దారుణమన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం మొదట తెచ్చిన జీవో 9పై స్టే కొనసాగుతున్నప్పుడు మరో జీవో ఎలా జారీచేస్తారని ఆయన ప్రశ్నించారు. బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. జీవో 46ను రద్దు చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీసీల ఆత్మగౌరవానికి భంగం కలిగినప్పుడు చిన్నచూపు చూసిన ప్రభుత్వం గద్దె దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాహూల్ గాంధీదేనని అన్నారు. రిజర్వేషన్లను తగ్గించి మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ అని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై పార్లమెంటులో కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలి

- బిజెపికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ప్రవేట్ బిల్లుకు మద్దతు ఇవ్వాలి
- బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే బాధ్యత బిజెపి కాంగ్రెస్ దే
- శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ బిల్లు పై చర్చించకుంటే పార్లమెంటు సభ్యుల ఇండ్లను ముట్టడిస్తాం
- అఖిలపక్షం తో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదితో భేటీ కావాలి
- బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 9న పార్లమెంటు ను ముట్టడిస్థా%శీ
- చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ లో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**

ఈనెల ఒకటవ తేదీన పార్లమెంట్ లో జరిగిన బీఏసి సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై పార్లమెంట్ లో ఇటు ప్రతిపక్షాలు, అటు అధికారపక్షం కూడా ఎజెండాలో చేర్చాలని మాట్లాడకపోవడం దేశంలోని 80 కోట్ల మంది బీసీలను వంచించడమేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మరియు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని హరిత ప్లాజా హొటల్ లో బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఈనెల 8 9 తేదీలలో జరిగే చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం శీతాకాల పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున దేశంలోని బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగ సవరణ కావాలంటే ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లపై ప్రైవేటు బిల్లు ను ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటులో ప్రవేట్ బిల్లు పెడితే బిల్లుకు మద్దతు ఇచ్చేవారు ఎవరో ఇవ్వనివారు ఎవరు బీసీలకు దోస్తులు ఎవరో, ద్రోహులు ఎవరో పాల నీళ్ల అవలే తేలిపోతుందని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీసీ అయితే, బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే, బీసీ బిల్లుకు మద్దతు తెలుపుతరని, లేదంటే బిజెపి బీసీలకు శాశ్వత శత్రువుగా మారిపోవడం ఖాయమన్నారు, బిజెపి కాంగ్రెస్ పార్టీలు బీసీల విషయంలో కప్పదాటు వైఖరి అవలంబిస్తున్నా యని అగ్రకుల రిజర్వేషన్ల విషయంలో సానుకూలంగా స్పందించి 48 గంటల్లోనే చట్టాన్ని చేసుకున్నటువంటి ఈ పార్టీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో ద్వంద విధానాలు అవలంబిస్తున్నాయని ఆయన ఫైర్ అయ్యారూ కామారెడ్డి డెకరేషన్ ద్వారా 42% రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ మాటలు నీటి మూటలుగా మారాయని, ప్రస్తుతం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలను మోసం చేసి 42 శాతం రిజర్వేషన్లు దేవుడు ఎరువు కానీ, గత 2019లో ఉన్న 23% రిజర్వేషన్లను 17% తగ్గించి బీసీలను నమ్మించి నట్టేట ముంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం పార్టీ పరంగా ఇస్తామని ఈరోజు వరకు కూడా పార్టీ పరంగా 42 శాతం ఇవ్వాలని పార్టీ తరపున విధాన నిర్ణయం కూడా తీసుకోలేదని,ఇటు చట్టబద్ధంగా, అటు పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బీసీలకు తోక చేశారని ఆయన మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి సంవత్సరాల పాలనలో

59 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టాడని, ఇప్పుడు 60వసారికి బీసీల కోసం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ జరపాలని, కాంగ్రెస్ అధిష్టానం, ఇండియా కూటమినేతలతో సమావేశం ఏర్పాటు చేసి పార్లమెంటును సమయం కాంగ్రెస్ వైపు నుండి రాజకీయ పోరాట కార్యాచరణలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ఆమోదించడానికి అధికార విపక్ష పార్లమెంట్ సభ్యులు పార్లమెంటులో చర్చకు పట్టు పట్టాలని, పార్లమెంటును వేదికగా చేసుకుని పోరాటం చేయాలని ఆయన డిమాండ్ చేశారు, లేని పక్షంలో పార్లమెంటు సభ్యులు ఇండ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాలని, దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేయాలని డిమాండ్తో ఈనెల 8 9న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, 9వ తేదీన వేలాది మందితో పార్లమెంటును ముట్టడిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, బిసి జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డా. చిర్ర రాజు గౌడ్, డా. సంగాని మల్లేశ్వర్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డపల్లి రఘుపతి, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజ దేవి, తెల్ల సుగుణ, పల్లెపు సమ్మయ్య, అమరావది సారంగపాణి, చిర్ర సుమన్ గౌడ్, కరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో హరీష్ రావు దిట్ట..

- ముందు కవిత ఆరోపణలకు హరీష్ రావు సమాధానం చెప్పాలి
- 9వ షెడ్యూల్ లో చేర్చితేనే బిసి రిజర్వేషన్ల అమలు సాధ్యం
- ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి
- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**

వాళ్ళ మీద వచ్చే ఆరోపణల నుండి ప్రజల మరల్చడానికే బిఆర్ఎస్ పార్టీ, హరీష్ రావు, కేటీఆర్ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. మంగళవారం చిల్పూర్ మండలం పల్లగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వందల ఎకరాల భూములు, వందల కోట్ల ఫాం హౌస్ లు ఉన్నాయని కావాలనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ అంచనాలను 1100 కోట్ల నుండి 1700 కోట్లకు పెంచారాని కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో దిట్ట అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తూనే ఉందని తెలిపారు. కవిత ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు అందరూ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం ఇష్టం లేదని విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిసి రిజర్వేషన్ల బిల్లును కేంద్రానికి పంపిస్తే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చితేనే బిసి రిజర్వేషన్ల అమలు సాధ్యమని తెలిపారు. దీనిని డిసి సంఘాల నాయకులు, ప్రజలు గమనించాలని సూచించారు. ఇదంతా తెలిసి కూడా కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామాల అభివృద్ధి కుంటు పడుతుందని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులు తీసుకువచ్చానని అన్నారు. పని చేయని వారు, పనికిరాని వారు చాలా మాటలు మాట్లాడుతున్నారని, పంచాయతీ ఎన్నికల తర్వాత నియోజకవర్గ అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధిలో ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్న నియోజకవర్గానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ గా వేముల రామకృష్ణ



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**

తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ గా వేముల రామకృష్ణ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ, మహాత్మగాంధీ యూనివర్సిటీలకు చెందిన పలు విద్యార్థి సంఘాల నాయకులు సమావేశమై రామకృష్ణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కాచిగూడలో వేముల రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల సాధనతో పాటు సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల పోరుబాటను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అన్ని యూనివర్సిటీలలో సభలు, సమావేశాలు నిర్వహించి యూనివర్సిటీల స్థాయిలో జేఏసీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులను సంఘటితం చేసి విద్యార్థుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యార్థి సంఘటిత శక్తిని చూపించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. విద్యార్థి నేతలు సంజయ్, హరికృష్ణ, శివ, వినోద్, జగదీష్, అరుణ్, రాంబాబు, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

» వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ






**తెలుగు వెలుగు చీఫ్ ఆఫ్ బ్యూరో, డిసెంబర్ 2**

వరంగల్‌లో బార్ అసోసియేషన్ లో రక్తదాన శిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు రక్త దానంతో ఎందరో ప్రాణాలను కాపాడవచ్చని, తలసేమియా, హిమోఫీలియా లాంటి రోగులకు రక్త దానం ఎంతో మేలు చేస్తుందని, రక్త దానం చేయండి ప్రాణాలు కాపాడండని న్యాయవాదులకు వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ కోర్టు ప్రాంగణం డి ఎల్ ఎస్ సేవా సదన్ లో వరంగల్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్, వరంగల్ డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభించి ఆమె మాట్లాడారు. వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు నిర్మల గీతాంబ, పట్టాభి రామారావు న్యాయమూర్తులు ప్రసంగిస్తూ రక్తదానం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడబడుతాయని, రక్తదాన ఆవశ్యకత గురించి ప్రచారం చేసి కోర్టు ఆవరణలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. రక్తదాన శిబిరం ఒక సేవా కార్యక్రమమే కాకుండా, మానవతకి ప్రతీకని, న్యాయవాదులు న్యాయం కోసం పోరాడడంతో పాటు సామాజిక బాధ్యతతో రక్తదానం చేయడం సమాజానికి మంచి సందేశం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ.. రక్తం కొరత తీవ్రంగా పెరుగుతున్న తరుణంలో థలసీమియా పిల్లలు, అత్యవసర శస్త్రచికిత్సలు, క్యాన్సర్, ప్రమాద బాధితులు ప్రాణాలు చేతిలో పెట్టుకొని రక్తానికై ఎదురు చూస్తున్నారని, మన దేహం నుంచి వెలువడే ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు వెలుగునిస్తుందని

రక్తం ఇవ్వండం ప్రాణాన్ని నిలబెట్టడం మనిషితనమని, మానవత్వానికి ప్రతీకని అన్నారు. ప్రతివారు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సాయి కుమార్, న్యాయమూర్తులు క్షమా దేశ్ పాండే, రామలింగం, నారాయణ బాబు, ఉషా క్రాంతి, పూజ, నందికొండ రితిక, హారిక, వెంకట చంద్ర ప్రసన్న, వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్, మహిళా సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, హనుమకొండ బార్ మహిళా సంయుక్త కార్యదర్శి, కోశాధికారి సిరిమల్ల అరుణ, వరంగల్, హనుమకొండ గ్రంథాలయ కార్యదర్శులు గుండ కిషోర్, వెంకట్, సీనియర్ ఇ.సి మెంబర్ ఇజ్జగిరి సురేష్, మహిళా సీనియర్ ఇ.సి కళకోట్ల నిర్మల జ్యోతి, ఇ.సీ సభ్యులు మర్రి రాజు, జాటోతు రవి, తోట అరుణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ శాఖ పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె కిషన్ రావు, బ్లడ్ డోనర్ మోటివేటర్ గంధసిరి శ్రీనివాస్, మడిపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసారు. రక్తదానం చేసిన 60 మంది న్యాయవాదుల కు ప్రతి సభ్యునికి పండ్లు పంపిణీ చేసి సర్టిఫికేట్లు ఇచ్చి అభినందనలు తెలిపారు. రక్తంతో ప్రాణాలను కాపాడే ఈ సేవలో పాల్గొన్న అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**



పేద ప్రజల కోసం ప్రతి రోజు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని హిందూ స్మశాన వాటిక ట్రస్ట్ చైర్మన్ రాజేందర్ పటేల్ గౌడ్ కోరారు. మంగళవారం కాచిగూడ హరాసెంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని మెడికల్ అండ్ హెల్త్ సెంటర్ లో ఏర్పాటు ఉచిత హోమియోపతి వైద్య సేవలను ఆయన ప్రారంభించారు. హిందూ స్మశాన వాటిక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ అండ్ హెల్త్ సెంటర్ లో ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు హోమియోపతి వైద్యురాలు డాక్టర్ ప్రసన్న ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు జనరల్ మెడిసిన్, ఫిజియోథెరఫిలో ప్రతి రోజు అందిస్తున్న ఉచిత వైద్య సేవలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులను కూడా అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీన కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. అదే రోజు ఉచితంగా మెహిందీ, బ్యూటీషియన్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ఆసక్తిగల మహిళలకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాజ్కుమార్ విగ్. కన్నె రమేష్ యాదవ్, సాయి గిరిధర్, విజయ్ కుమార్, నందకిషోర్ యాదవ్, డాక్టర్ కొండా శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రివ్యూ సమావేశంలో పాల్గొన్న బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డా. ముచ్చ రాజిరెడ్డి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**




హైదరాబాద్ గాంధీభవన్లో పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేతలు, తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్రంలోని వివిధ జిల్లా నేతలతో పాటు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎఐసిసి కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రాంతానికి చెందిన నేతలు చెప్పిన పలు అంశాలను పరిగణంలోకి తీసుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా అడుగు బలిగిన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. పార్టీ శ్రేణులు, నాయకులు ఎప్పుడు ప్రజల మధ్య ఉంటూ.. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ.. సమస్యలను పరిష్కరిస్తూ.. ప్రజల మన్ననలను పొందాలన్నారు. మహిళా సాధికారత కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, వడ్డీ లేని రుణాలు, మహిళలకు పెట్రోల్ బంకులు, చిరు కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు కూడా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. నవంబర్ 19న డాక్రా మహిళలందరికీ చీరాల పంపిణీ చేశామని, త్వరలోనే తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలందరికీ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు.

# తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన రాష్ట్ర నాయకులు డా. ముచ్చ రాజిరెడ్డి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 2**



హైదరాబాద్ గాంధీ భవన్ లో మంగళవారం రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ అధ్యక్షతన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నేతలతో కలిసి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూ సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర నాయకులు డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం తమ వంతు కృషి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని డాక్టర్ ముచ్చ రాజిరెడ్డికి సూచించి, ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# సింగరేణి లో బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి కీలక ఖనిజాల వెలికితీత కు ఒప్పందం

- సీఎస్ఐఆర్-ఐఎంఎంటీతో సింగరేణి సంయక్త అన్వేషణ
- సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో కీలక ఒప్పందం
- కీలక ఖనిజ స్వయం సమృద్ధి లో గొప్ప ముందుడుగు :
- సీఎండీ ఎన్.బలరామ్
- స్వదేశీ సాంకేతికతో వ్యర్థాల నుంచి విలువైన
- ఖనిజాల వెలికితీత :
- ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామనుజ నారాయణ్



హైదరాబాద్ డిసెంబరు 2, తెలుగు వెలుగు

సింగరేణి వ్యాప్తంగా ఉన్న బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇతర కీలక ఖనిజాలను అన్వేషించి వాటిని వెలికి తీసేందుకు ప్రముఖ పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్– ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్–ఐఎంఎంటీ) తో సంయుక్త భాగస్వామ్యంలో పని చేసేందుకు సింగరేణి కాలరీస్ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా సింగరేణి ప్రాంతాల్లో షేల్, మట్టి, సాండ్స్టోన్, గ్రానైట్ రాళ్లు, బొగ్గు ఫ్లై యాష్, బాటమ్ యాష్ లలో నిక్షిప్తమై ఉన్న కీలక ఖనిజాలను వెలికితీయనున్నారు.
మంగళవారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించేందుకు అనుగుణంగా ఇరుపక్షాలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కీలక ఖనిజ రంగంలో పరస్పర సహకారం కోసం ఈ ఏడాది జూన్ లో తొలుత ఒక అవగాహన కుదుర్చుకున్నామని, తాజా ఒప్పందంతో ఈ ప్రాజెక్టు ప్రారంభానికి బలమైన ముందడుగు పడిందని ఈ సందర్భంగా సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలోని ఓపెన్ కాస్టు గనుల్లో, ఎస్టీపీపీ నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్, బాటమ్ యాష్లో, ఇక్కడి గుట్టల్లో కీలక ఖనిజాల ఉనికిని ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు.

సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వీటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు.

సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోషియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, లాభదాయకత శాతాన్ని బట్టి ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఎంటీ డైరెక్టర్ శ్రీ డాక్టర్ రామానుజ నారాయణ్ మాట్లాడుతూ.. పారిశ్రామిక వ్యర్థాల నుండి క్రిటికల్ మినరల్స్ వెలికితీత, స్వదేశీ సాంకేతిక పద్ధతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమన్నారు. భారతదేశంలో గ్రీన్ టెక్నాలజీ కి అవసరమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, క్రిటికల్ మినరల్స్ భద్రత దిశగా ఇది గొప్ప ముందడుగు అన్నారు. ఇది లాభదాయకంగా ఖనిజాల వెలికితీత అవకాశాలకు బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ – ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో %డ% ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి కార్యక్రమంలో డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు సంతకాలు చేశారు. ఈడీ ఎస్టీపీపీ చిరంజీవి, జీఎం(కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బి.శ్రీనివాస్, జీఎం చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

కాశీపురం రవి కుమార్



సంగారెడ్డి డిసెంబర్ 2 తెలుగు వెలుగు

నాగుశాన్ పల్లి గ్రామం సదాశివపేట మండలం సంగారెడ్డి జిల్లా మా గ్రామం బిసి గ్రామం. నా పేరు కాశీపురం రవికుమార్ అని బిఆర్ఎస్ పార్టీ తరఫున మా ఊరి గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను. మా ఊరి I లో నేను సర్పంచిగా గెలిస్తే నా మొదటి సంతకం మా గ్రామ రోడ్డు సమస్య తీర్చడానికి పెడతానని అలాగే వర్షాలు పడినప్పుడల్లా పంట నీట మునిగి సుమారుగా 100 నుండి 150 ఎకరాల వరకు పంట నష్టం జరుగుతుంది. దీనిని నిర్మూలించడానికి మా ఊరి వాగు పై బ్రిడ్జి ఏర్పాటుకే నేను పోరాడుతానని. అలాగే మా గ్రామంలో ఉన్న ప్రతి సమస్యపై ముఖ్యంగా వైకుంఠధామానికి సంబంధించి రికార్డులో మూడు ఎకరాలు ఉందే కానీ ఎకరం నర మాత్రమే మాకు అందుబాటులో ఉంటుందని దీనికి సంబంధించి పూర్తి సమగ్ర విశ్లేషణ చేపట్టి మా ఊరి గ్రామ ప్రజలకు నేను ఎప్పుడు అందుబాటులో ఉంటే ప్రతి సమస్యపై పోరాడుతానని హామీ ఇస్తున్నారని రవి పేర్కొన్నారు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని కాశీపురం రవి కుమార్ తెలిపారు.

# గ్రామ అభివృద్ధిని చే సే వారికి మా ఓటు







సంగారెడ్డి డిసెంబర్ 2 తెలుగు వెలుగు

సదాశివపేట మండలంలోని నాగుసాంపల్లి గ్రామంలో ప్రధానమైనటువంటి సమస్య లు వర్షాలు వర్షాల కారణంగా వాగు పొంగడం వల్ల రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని గణేష్, కృష్ణ, రాజు లు తెలిపారు రైతులకు తీవ్ర నష్టం జరుగు తుందని అలాగే చిన్న పిల్లలు కూడా ఆ గుంతలో పడి చనిపోయిన సందర్భాలు కూడా మా ఊర్లో ఉన్నాయనీ అన్నారు . మా ఊరి మురికి కాలువలు కూడా ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోలేకపోతున్నామని ఇప్పటివరకు సరైన నాయకత్వం లేకపోవడం వల్ల మా ఊరి సమస్యలు పరిష్కారం కాలేకపోతున్నాయని కానీ ఈసారి ఎలక్షన్లో ఈ సమస్యలు తీర్చే బలమైన నాయకుల్ని ఎన్నుకో తలుచుకున్నామనీ విలేజ్ నాగుసాన్పల్లి లో ప్రధాన సమస్యలు బిటి రోడ్డు నల్లవాకు గతంలో ఈ నల్ల వాగు తెగిపోవడం వల్ల 100 ఎకరాల వరకు నష్టం ఏర్పడింది రైతులు ఇబ్బందులు పడ్డారు గత రెండు సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగుతుంది కలెక్టర్ కి అధికారులకు నివేదికలు ఫిర్యాదులూ చేసుకున్న కూడా తాత్కాలిక పరిష్కరాలు చూపిస్తున్నారే గాని పర్మినెంట్ పరిష్కారం అనేది





ఇంతవరకు జరగలేదు. ప్రభుత్వాలు మారుతున్న మా గ్రామ సమస్యలు మాత్రం తీరడం లేదు వర్షాలు పడ్డప్పుడల్లా రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందనీ తెలిపారు మా విలేజ్ లో ప్రధానంగా మూడు వెంచర్లు ఉన్నాయి మూడు వెంచర్ల వల్ల మా గ్రామం చాలా సమస్యలు ఎదుర్కొంటుంది. మా విలేజ్లో సుమారుగా 150 ఎకరాల వరకు పత్తి సాగు చేసే రైతులు ఉన్నారనీ వెంచర్ల తరఫున గ్రామస్తులు ఒక విన్నపం చేసుకుంటున్నారనీ ఎవరు వెంచర్ వేసిన కూడా ఆ వాగు వెడల్పు మెజర్మెంట్ ద్వారా వాగు వెడల్పుని పెంచడం వలన రైతులకు కూడా ఎలాంటి నష్టం జరగకుండా ఉందని కోరుకుంటున్నాను. వెంచర్ వల్ల సుమారుగా 25 ఎకరాల పంట నష్టం జరుగుతుందనీ తెలిపారు. రైతులను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ఇటు అధికారులు అటు వెంచర్ వాళ్ళు సహకరించాలని కోరుకుంటున్ననని. దేశానికి వెన్నెముక రైతు ఆ రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామని అన్నారు

# 710 గ్రాముల గంజాయి పట్టివేత



హైదరాబాద్ డిసెంబర్ 2 తెలుగు వెలుగు

షేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెహ్రునగర్లో మంగ్లీ నరేష్ అనే వ్యక్తి గంజాయి అమ్మకాలు జరుపుతుండగా ఎస్టీఎఫ్ సీ టీమ్ ఎస్సై మంజు సిబ్బంది పట్టుకున్నారు.నిందితుడి వద్ద 710 గ్రగాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని గంజాయిని షేర్ లింగంపల్లి స్టేషన్లో అప్పగించారు.

# క్రీడలో తర్ఫిదుకు నగదు ప్రోత్సాహం.

## కమిషనర్ చేతుల మీదుగా రెజ్లింగ్ క్రీడలో రానించడానికి కానిస్టేబుల్ చరణ్కు రూ. 75 వేల అర్థిక సాయం.



హైదరాబాద్ డిసెంబర్ 2 తెలుగు వెలుగు

ఎక్సైజ్ ఎస్టీఎఫ్ సీ టీమ్లో కానిస్టేబుల్గా పని చేస్తూ రెజ్లింగ్ క్రీడలో రాణిస్తున్న చరణ్కు మంగళవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ రూ. 75 వేల నగదు ప్రోత్సాహన్ని అందించారు.2025లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ రెజ్లింగ్ పోటీల్లో రెండో స్థానంలో రాణించి సిల్వర్ మెడల్ను సాధించాడు.
2024%–%2025లో జరిగిన అల్ ఇండియా సర్వీసెస్ రెజ్లింగ్ టోర్నమెంట్ల్లో కానిస్టేబుల్ చరణ్ జాతీయ స్థాయిలో మూడో స్థానం సాధించి మంచి ప్రతిభ కనబరిచాడు.
2025%–%26 సంవత్సరంలో జరుగనున్న అల్ ఇండియా సర్వీసెస్ రెజ్లింగ్ టోర్నమెంట్లో బాగా రాణించాలని, రెజ్లింగ్ సాధనకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసుకోవడానికి అర్థిక సాయం అందిస్తున్నామని కమిషనర్ అన్నారు.
త్వరలో జరుగనున్న అల్ ఇండియా సర్వీసెస్ రెజ్లింగ్ టోర్నమెంట్లో మంచి మెడల్స్ను సాధించి ఎక్సైజ్శాఖకు గుర్తింపు తీసుకరావాలని కమిషనర్ కానిస్టేబుల్ చరణ్కు సూచించారు. మంచి సాధన చేయాలని అన్నారు.
ఎక్సైజ్శాఖలో పని చేస్తూ క్రీడల్లో రాణిస్తున్న వారికి ప్రోత్సాహంగా ఇంక్రిమెంట్ ఇవ్వడానికి అవకాశాలపై పరిశీలించాలని, ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాయాలని ఇంచార్జ్ అడిషనర్ కమిషనర్ ఖురేషిని కమిషనర్ అదేశించారు.
కానిస్టేబుల్ చరణ్కు నగదు ప్రోత్సాహ కార్యక్రమంలో కమిషనర్తో పాటు ఇంచార్జ్ అడిషనర్ కమిషనర్ ఖురేషి, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరథ్లు ఉన్నారు.
.

# 'డిఫెన్స్ స్ట్రాటజిక్ హబ్ ఆఫ్ ఇండియా'గా తెలంగాణ

- రాష్ట్రంలో డ్రోన్ మాన్యుఫ్యాక్చరింగ్, టెస్టింగ్ కారిడార్ కు ప్రణాళికలు
- రూ.850 కోట్లతో మహేశ్వరంలో 'జేఎస్ డబ్ల్యూ యూఏవీ ఫెసిలిటీ'
- ఏటా 300 వరకు వీబీఏటీ డ్రోన్ల ఉత్పత్తి... కొత్తగా 300 మందికి ఉద్యోగాలు
- 'భూమి పూజ' కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్ డిసెంబర్ 2 తెలుగు వెలుగు

తెలంగాణను 'డిఫెన్స్ స్ట్రాటజిక్ హబ్ ఆఫ్ ఇండియా'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అడ్వాన్స్ డ్ అన్ మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్, డిఫెన్స్ ఇన్నోవేషన్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా మార్చేలా 'ఎకోసిస్టం'ను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో డ్రోన్ మాన్యుఫ్యాక్చరింగ్, టెస్టింగ్ కారిడార్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. మంగళవారం జేఎస్ డబ్ల్యూ, షీల్డ్ ఏఐ సంయుక్తంగా రూ.850 కోట్లతో మహేశ్వరంలోని ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చర్ క్లస్టర్(ఈఎంసీ)లో ఏర్పాటు చేయనున్న 'జేఎస్ డబ్ల్యూ అన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికిల్(యూఏవీ) ఫెసిలిటీ' భూమి పూజకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... డ్రోన్లు, శాటిలైట్లు, సైబర్ సిస్టమ్స్, ఏఐ అనేవి ఇకపై భవిష్యత్తు సాంకేతికతలు కావని, అవి ఇప్పటికే ఆధునిక యుద్ధాల నిర్వహణ వ్యవస్థగా మారాయన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో డ్రోన్ల తయారీలో స్వయం సమృద్ధిని సాధించడం జాతీయ భద్రతకు అత్యంత అవసరమన్నారు. 2030 నాటికి దేశీయ డిఫెన్స్ యూఏవీ, డ్రోన్ మార్కెట్ వాల్యూ 4.4 బిలియన్ డాలర్లు, 5 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశముందన్నారు. ఈ పరిస్థితులను మనకు అనుకూలంగా మార్చుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఎల్బిట్ సిస్టమ్స్, షీబెల్ లాంటి అంతర్జాతీయ డిఫెన్స్ దిగ్గజ సంస్థల తయారీ కేంద్రాలు హైదరాబాద్ లో ఉండటం 'రైజింగ్ తెలంగాణ'కు నిదర్శనమన్నారు. ఈ 16 ఎకరాల స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీలో ఏటా 300 వరకు వీబీఏటీ డ్రోన్లు తయారవుతాయన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికి ఇక్కడ ఉత్పత్తి మొదలవుతుందని, ప్రొడక్షన్, రీపేర్, టెస్టింగ్... ఇలా అన్ని ఒకేచోట అందుబాటులో ఉంటాయన్నారు. కొత్తగా 300 మందికి హైవాల్యూ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో జేఎస్ డబ్ల్యూ డిఫెన్స్ ఫౌండర్ పార్థ్ జిందాల్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో 6 మంది ఉద్యోగులు పదవీ విరమణ

హైదరాబాద్ డిసెంబర్ 2 తెలుగు వెలుగు

జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 6 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్లో గణిత ఒలంపియాడ్ పరీక్ష

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలు పంపిణీ






జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 2, 2025 మంగళవారం రోజున హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గణిత ఒలంపియాడ్ పరీక్షను నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. గణిత ఒలంపియాడ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తొలి పది మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారంగా శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వి. లలిత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ, "ఈ తరహా గణిత ఒలంపియాడ్ పరీక్షలు విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలను, తార్కిక ఆలోచన శక్తిని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేస్తాయి" అని పేర్కొన్నారు.
అధ్యాపక బృందం మాట్లాడుతూ, మధురమ్మ ట్రస్ట్ ప్రతి సంవత్సరం విద్యార్థులలో దాగి ఉన్న గణిత ప్రతిభను వెలికి తీయడానికి టాలెంట్ టెస్టులు నిర్వహించడం, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు విద్యాపరమైన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అక్షిత, శ్రీ శేష్మ చెర్రీ, అంకిత, విశ్వరాజ్యశ్రీ, నాగేంద్ర, హన్సిక, కీర్తి ప్రియ, మాధురి, కీర్తనలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. రాజశ్రీ, పి. శ్రీధర్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పురోహిత సంఘం వారి వారిశుభాశీస్సులు పొందిన బిఆర్ఎస్, సిపిఎం, జిడిపి కూటమి బలపరుస్తున్న సర్పంచి అభ్యర్థి మానే. రామకృష్ణ,1,2,3 వార్డు సభ్యులుఉడత.రమేష్, పూర్ణచంద్రరావు, గంగాభవాని





డిసెంబర్ 11వ తేదీన జరుగుతున్నభద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్, సిపిఎం, జిడిపి పార్టీలు బలపరుస్తున్న భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమానె. రామకృష్ణ1, 2,3 వార్డుల కు వార్డు మెంబర్స్ గా పోటీ చేస్తున్న ఉడత. రామకృష్ణ, పూర్ణచందర్రావు, గంగాభవాని మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహిస్తూ సూపర్ బజార్ సెంటర్లోరాజుల సత్రం సమీపంలో జరుగుతున్న బ్రాహ్మణ పురోహిత సంఘ సమావేశంలో పాల్గొని పురోహితులను తమకు ఓట్లు వేసి గెలిపించవలసినదిగా సర్పంచ్ అభ్యర్థి, వార్డ్ మెంబర్స్ కోరారు. మీ శుభాశీస్సులతో గత అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే విజయం సాధించారని, దివ్య క్షేత్రం భద్రాచలం గ్రామపంచాయితీ ఎన్నికలలో పురోహితుల శుభాశీస్సులు పొందడానికి వచ్చామని సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, రామాలయ పరిసర ప్రాంతాలలో ఉన్న 1,2,3. వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పురోహితులను కోరారు. బ్రాహ్మణ సమాజంతో టిఆర్ఎస్ పార్టీకి సత్సంబంధాలు ఉన్నాయని, బ్రాహ్మణులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించడంలో, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఏర్పాటు చేసి బ్రాహ్మణులకు విదేశీ విద్య, మొదలగు ఇతర సంక్షేమ పథకాలను అందించిన ఘనత గత ముఖ్యమంత్రి బ్రాహ్మణ శ్రేయోభిలాషి శ్రీ కేసీఆర్ కేదక్కిందని సర్పంచ్ అభ్యర్థి రామకృష్ణ తెలియజేస్తూ, దివ్య క్షేత్రం భద్రాద్రి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.
మాకూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థులు కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో పాటు3 పార్టీల కేడర్ కూడా పాల్గొన్నారు.

## కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్




హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్ వద్ద సెవరేజ్ లైన్ మరియు స్ట్రాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ వారి సమాచారం మేరకు జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ మరియు జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి తక్షణమే శుభ్రపరచాలని అధికారులతో చెప్పిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సెవరేజ్ లైన్ మరియు స్ట్రాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ వారి సమాచారం మేరకు జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ మరియు జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి తక్షణమే శుభ్రపరచాలని అలానే జలమండలి అధికారులను బకెట్ క్లీనింగ్ చేయించాలని చెప్పడం జరిగింది, అలానే జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సిల్ట్ క్లీనింగ్ చేయడం దగ్గరుండి పరిశీలించడం జరిగిందని చెప్పడం జరిగింది, అలానే ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అడిషనల్ డీ జీ ఎం శివ , వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, వారి సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## జనసంద్రోహంగ జనగాం పాండు సర్పంచ్ అభ్యర్థి నామినేషన్





భువనగిరి మండలం తుక్కపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జనగాం పాండు మంగళవారం రోజున అనాజిపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఎన్నికల క్లస్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జనగాం పాండుకి మద్దతు తెలుపుతూ తుక్కపురం గ్రామం నుండి అనాజిపురం ఎన్నికల క్లస్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా మరియు మహిళలు ఆటోల్లో వచ్చి నామినేషన్ దాఖలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్,యదాద్రి భువనగిరి జిల్లా యాదవ్ సంఘము అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ నల్లమాస శారదా సత్యనారాయణ గౌడ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ రెడ్డి,పడమటి జైపాల్ రెడ్డి,గూడూరు బాల్ రెడ్డి,జక్కడి శేఖర్ రెడ్డి,కొల్లోజు వెంకటేష్ చారి,జనగాం మహేష్,రత్నాపురం పురుషోత్తం,వార్డ్ మెంబర్స్ అభ్యర్థి జనగాం ఇంద్రారమ్మ,రత్నాపురం శ్రీకాంత్,జనగాం మహేష్,రాసాల క్రాంతి యాదవ్,రాసాల లింగస్వామి యాదవ్,రాసాల క్రాంతి యాదవ్,వల్లపు సతీష్ యాదవ్,ముంత కృష్ణవేణి,దొమ్మటి భాగ్యలక్ష్మి,ఎల్లకొండ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగులకు ఓడి సౌకర్యం



అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 3న బుధవారం దివ్యాంగ ఉద్యోగులందరికీ ఆదర్ డ్యూటీ (ఓడీ )సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. మహిళ లు,పిల్లలు, వికలాంగుల, ప్రభుత్వ సీనియర్ సిటిజెన్స్ విభాగం ప్రభుత్వంకు నివేదించిన దృష్ట్యా అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రములోని అన్ని జిల్లాల్లో నిర్వహించే వేడుకల్లో పాల్గొనేందుకు వీలుగా ఈ నెల 3న దివ్యంగులయిన ఉద్యోగుకందరికీ ఓడీ సౌకర్యం ను జీవోఆర్టి నెంబర్ 1683 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామ కృష్ణారావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారని దివ్యంగ ఉద్యోగుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

## టీవీ9 రిపోర్టర్ రవికిరణ్, తండ్రి కొల్లి లాజర్, పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారే , జూపల్లి రమేష్



అశ్వారావుపేట మున్సిపాలిటీ లో మంగళవారం ఉదయం విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికంగా పేరు పొందిన కొల్లి లాజర్, కన్నుమూయడంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర విచారంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహాన్ని చివరి దర్శనార్థం కుటుంబ సభ్యులు ఇంటి వద్ద ఉంచగా,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.జూపల్లి రమేష్ ప్రత్యేకంగా వచ్చి లాజర్, పార్థివదేహానికి పుష్పాంజలి అర్పించారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఆయన కుటుంబ సభ్యులను ఆదరిస్తూ
"కొల్లి లాజర్, మా ప్రాంతంలో ఎంతో స్నేహసౌభ్రాతృత్వంతో జీవించారు. మంచి మనసు, మానవతా విలువలతో కూడిన వ్యక్తి. ఆయన మరణం ఈ ప్రాంతానికి తిరుగులేని లోటు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను" అని భావోద్వేగంగా తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గం నాయకులు జూపల్లి రమేష్ మాట్లాడుతూ రవికిరణ్ వంటి మంచి జర్నలిస్టును పెంచిన కుటుంబ నేపథ్యం ఆయన వ్యక్తిత్వానికి చెబుతుంది. కుటుంబ సభ్యులకు నా ప్రగడ సానుభూతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్.కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పీజేఆర్ నగర్ కాలనీలో మల్టీపర్పస్ కాంప్లెక్స్

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రెండు కోట్ల రూపాయల



అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న మొదటి అంతస్తు స్లాబు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా మొదటి అంతస్తు స్లాబు నిర్మాణాన్ని నాణ్యతప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శు భకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల లకు ఆహ్వానం

మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో డిసెంబర్ 7 రోజున ఉదయం 9 గంటలకు ప్రాథమిక పాఠశాలలో అరిగే వెంకటేష్ గురు స్వామి 18వ మహా పడిపూజకు రావలసిందిగా మంగళవారం రోజున మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనకబోయిన రాజ మల్లేష్ (బాబు) గురుస్వామి,ఇస్తారి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం డిసెంబర్ 3 2025

# జిల్లా కలెక్టర్ ను సన్మానించిన టీఎన్జీవో

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 2**
ప్రజాసేవ, పరిపాలన, వినూత్న కార్యక్రమాల రూపకల్పనలో చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతిష్ఠాత్మక భారత్ గౌరవ్ అవార్డు ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, అనాథలు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నాం జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు.

కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనాధ బాలికకు వివాహం నిర్వహించడం మానవత్వానికి నిలువెత్తు



ఉదాహరణగా నిలిచిందన్నారు. శుక్రవారం సభ పేరిట ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం మహిళల అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే భావనతో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలందరికీ 50 వేల ఖరీదైన ఉచిత వైద్య పరీక్షలు చేయించడం గొప్ప విషయమని అన్నారు.

పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు నూతన ప్రోత్సాహం ఇస్తూ, మళ్లీ బడిబాట పట్టించే ప్రత్యేక మార్గదర్శక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పనిచేసే ప్రాంతపు భాష, సంస్కృతులను స్వయంగా నేర్చుకుంటూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన అరుదైన అధికారిణి పమేళా సత్పతి అని అన్నారు. బధిర విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకోవడానికి స్వయంగా సైన్ లాంగ్వేజ్ నేర్చుకుని దివ్యాంగుల కోసం విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు.

కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షకార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, కార్యదర్శి సర్దార్ ఆర్మీందర్ సింగ్, తిరుమల శారద, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు%-%కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, లవ్ కుమార్, కమలాకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.రూరల్ C I నిరంజన్ రెడ్డి




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 2**
హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,నేను తప్పక ఓటు వేస్తాను, మీరు కూడ ఓటు వేయండి! కాని (డబ్బుకు ప్రలోబపడి కాదు) మీ ఓటే ఒక ప్రశ్నించే గొంతుగా కావాలి! అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది అని దానిని ప్రతి ఒక్క ఓటర్ వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీగల నాయకుడిని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్,ఉపాధ్యక్షులు కొండకింది వేణుగోపాల్ శర్మ, కోశాధికారి తోడుపునూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 2**
గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశానికి హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎర్రజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు.
పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి అత్యధిక స్థానాల్లో గెలిపించాలన్నారు.
మానేరు చెక్ డాం ఘటనపై జ్యుడిషియల్ విచారణ



చేయాలి
పది రోజుల క్రితం తనుగుల గ్రామ సమీపంలోని మానేరు వాగు పై నిర్మించిన చెక్ డాం ధ్వంసమైన ఘటనపై జ్యుడీషియల్ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.
గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో మానేరు వాగులో 24 కోట్లతో చెక్ డ్యామును నిర్మించారని, రాత్రికి రాత్రి చెక్ డాం ఎలా కృంగిపోయిందో విచారణ చేపట్టి దోషులను బహిర్గతం చేసి, కఠినంగా శిక్షించాలి అన్నారు. రైతులకు మత్స్యకారుల ఉపాధికి ఎంతగానో ఉపయోగపడే ఈ చెక్ డాం ధ్వంసం కావడంతో నీళ్లు లేక తమ భూముల్లో పంటలు పండే పరిస్థితులు ఉండవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.
చెక్ డాం ధ్వంసం పై అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకోవడం కాకుండా రైతుల పక్షాన నిలబడాలన్నారు.
ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్రమైన లోతైన దర్యాప్తు జరపాలన్నారు. తమ వ్యాపారానికి అడ్డుగా ఉందని చెక్ డాంను కూల్చివేశారా లేక నాసిరకం పనులతో నిర్మించడం మూలంగా కూలిందా అనే విషయాలు పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. విచారణను వేగవంతం చేసి ఘటనకు బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, బైరం సమ్మయ్య, కుసుమ రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ లో ముందుండాలి





**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 2:**
ఎన్.టి.పి.సి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను జిల్లా విద్యాధికారి జి.శారద మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు సృజనాత్మకత, సైన్స్ ఆవిష్కరణలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు స్వావలంబన కోసం లక్ష్యాలు సాధించాలని, టెక్నాలజీలో ముందుండాలని తెలిపారు. ప్రదర్శనలు పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడామిక్ అధికారి డాక్టర్ పి.ఎం.షేక్, జిల్లా సైన్సు అధికారి వి.హనుమంతు, జిల్లా విద్యాధికారి కార్యాలయ సెక్టోరియల్ ఆఫీసర్స్ కవిత, మల్లేష్, అజీమ్ లతో పాటు రామగుండం మండల విద్యాధికారి మల్లేశం, సురేంద్ర కుమార్, హరిప్రసాద్, విమల, రాజయ్య, హెచ్.ఎం. రాంరెడ్డి, స్వర్ణలత, ఆగయ్య, కొమురయ్య, లక్ష్మి, విజయకుమార్, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో... రామగుండంలో కమిషన్ల పాలన

**- ప్రశ్నించిన ప్రతిపక్షాలను బద్నాం చేసే కుట్రలు**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 02:**
రాష్ట్రంలో... రామగుండంలో కమిషన్ల పాలన నడుస్తోందనీ, ప్రశ్నించిన ప్రతిపక్షాలను బద్నాం చేసే కుట్రలు చేస్తున్నారనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ మాట్లాడుతూ ఇకపై థర్మల్ పవర్ ప్లాంట్ పెట్టం, గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ లు నెలకొల్పుతామని చెప్పారని సిఎం మాట్లాడిన విషయంపై మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడితే రామగుండంలో హరీశ్ రావు పవర్ ప్లాంట్ వద్దంటున్నారని అబద్ధపు మాటలు చెబుతూ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తారా అని అగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన వాటిపై సమాధానం చెప్పాలని డిమాండ్



చేశారు. అంతేకానీ రూపాయికి పావలా కూడా పలుకని నాయకులు మాజీ మంత్రిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారా... ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఎన్టీపీసీ యాజమాన్యం ఒక యూనిట్ కు 4 రూపాయల 70 పైసలకే ఇవ్వడానికి సిద్ధంగా ఉండగా, మంత్రివర్గ కేబినెట్ ఇచ్చిన డి.పి.ఆర్ 10, 800 కోట్ల ప్రకారం యూనిట్ కు 7 రూపాయల 40.పైసలు పడుతుందని అలాంటప్పుడు కమిషన్ల కోసమేనా థర్మల్ పవర్ ప్లాంట్ లు అని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించడం జరిగిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి కోసం బీఆర్ఎస్ పార్టీపై అబద్ధపు ప్రచారం చేయడం మానుకోవాలని హితవుపలికారు. రామగుండంలో జరుగుతున్నది దౌర్జన్యం, అవినీతి, కూలగొట్టడం మాత్రమేనని ఆరోపించారు. తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కనబడిన వాటిని రోడ్డు వెడల్పు, అభివృద్ధి పేరుతో కూల్చివేస్తూ పోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అంతా మోసమేనని, ఆరు గ్యారంటీలను అటకెక్కించారని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అంటూ బిల్లు పెట్టీ, ఆర్డినెన్స్ తీసుకువచ్చి తీరా సర్పంచ్ ఎన్నికల్లో 17 శాతమే ఇచ్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతిపక్షాలు ధర్నాలు చేస్తే కేసులు పెట్టే పోలీసులు, అధికార పార్టీ నాయకులు మాజీ మంత్రి దిష్టిబొమ్మ దహనం చేస్తే ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇసుక అమ్ముకొని బతుకడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కూల్చివేతలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నరన్నారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి గోపు ఐలయ్య యాదవ్, బాదే అంజలి, గాధం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, కవితా సరోజినీ, నూతి తిరుపతి, నారాయణదాసు మారుతి, బుర్రి వెంకటేష్, సట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ, కిరణ్ జీ, జక్కుల తిరుపతి, నిమ్మరాజుల సాగర్, తిమోతి, గుంపుల లక్ష్మి,

# బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో సన్నాహ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

**తెలుగు వెలుగు ప్రతినిధి మెదక్ నర్సాపూర్.**
ఈరోజు భారతీయ జనతా పార్టీ నర్సాపూర్ అసెంబ్లీ కార్యాలయంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్. ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా మండలాల వారీగా ఇన్చార్జిలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇన్చార్జ్ రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి నాగరాజు జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్య మాజీ పట్టణ అధ్యక్షులు బబ్బూరి కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగసని రాజు రామ్ రెడ్డి బిజెపి నాయకులు యాదగిరి శ్రీశైలం నందు సురేష్ మహేందర్ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ వినియోగం మానేద్దాం - లోటస్ పాండ్ విద్యార్థుల సందేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 2**
పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఒక ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. “ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం” అనే నినాదాలతో ఈ ర్యాలీ స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది.. విద్యార్థులు స్వచ్ఛ పర్యావరణం కోసం ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పర్యావరణ హితమైన జూట్ బ్యాగులు, కాగిత సంచులు వాడాలని కోరుకున్నారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, వాయువులు కలుషితమవుతున్నాయి, జీవవైవిధ్యం నాశనమవుతోందని వారు పోస్టర్లు,




ప్లకార్డుల ద్వారా సందేశాన్ని అందించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. పినాకిల్ ప్లస్ అకాడమిక్ విద్యా బోధనలో భాగంగా చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమని, ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో మంచి సందేశం వెళ్లిందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా జరిగే అనర్థాలు విద్యార్థులకు తెలుస్తాయని వారి కుటుంబంలో కూడా ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే నష్టాలను కుటుంబం లో తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పినాకిల్ ప్లేస్ అకాడమీకి ఇంచార్జ్ పుల్లూరి రాజ్యలక్ష్మి, అజర్ పాషా, టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో సర్ ఆందోళనలు

**- ఉభయసభల్లో చర్చకు పట్టు**
**- గందరగోళం మధ్య లోక్‌సభ నేటికి వాయిదా**

ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో పార్లమెంట్ ఉభయసభలు దద్ధరిల్లాయి. ఓట్ చోరీ, గద్ది చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. లోక్‌సభ ను కంట్రోల్ పెట్టేందుకు స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో స్పీకర్ ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. గందరగోళం కొనసాగింది. దాంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు. అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగినికి సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో స్వీపర్ గా పనిచేసి మంగళవారం పదవీ విరమణ పొందిన గొంటి లక్ష్మికి భీమేశ్వర సదన్ లో ఆలయ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా టీఎన్జీవో స్పెషల్ యూనిట్ మినిస్టీరియల్, 4వ తరగతి సిబ్బంది యూనియన్ తరపున ఆమెకు శాలువా కప్పి సన్మానించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి శేషవస్త్రం కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు సంఘం అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఆలయ ఏఈవోలు శ్రవణ్ కుమార్, గోవిందుల అశోక్ కుమార్, జయ కుమారి, సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ వేద పండితులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ





**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ పై తహసీల్దార్లు, ఎంపీఓలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ట్రైనర్లు పీపీటీ ద్వారా మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని తెలిపారు. వారికి సంబంధిత అప్లికేషన్లు ఎంపీడీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని, వాటిని ఎస్ఈసీ నిబంధనల ప్రకారం నింపి అందజేయాలని సూచించారు. ఈ శిక్షణలో శిక్షణ నోడల్ అధికారి శేషాద్రి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారులకు శిక్షణ



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 02**
రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. అంతకముందు రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ స్వీకరణ సామాగ్రిని అందజేశారు. నామినేషన్ స్వీకరణ పై శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో మాట్లాడుతూ..
జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు
నామినేషన్ల స్వీకరణ కేంద్రములను మండల పరిధిలోని మడిపల్లి మాచనపల్లి కోరపల్లి బిజిగిరి షరీఫ్ తనువుల వావిలాల కేటాయించినట్లు తెలిపారు. రేపటినుండి అనగా 3 మూడవ తేదీ నుంచి గ్రామపంచాయతీ సర్పంచ్ , వార్డు మెంబర్లకు నామినేషన్లు కేంద్రాల్లో స్వీకరించనున్నట్లు చెప్పారు. ఇక్కడ రిటర్నింగ్ అధికారులు ఉన్నారు.

## అంతర్గం తాహ శీ ల్దార్ గా బాధ్యతలు చేపట్టి మొదటి సంవత్సరం పూర్తించిన - అంతర్గాం తహశీ ల్దార్ తూము రవీందర్ పటేల్



**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 02**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం తహసీల్దార్ ను శాలువాలతో సన్మానించిన రెవెన్యూ అధికారులు సిబ్బంది పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంతర్గాం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గా తూము రవిందర్ పటేల్ భాద్యతలు చేపట్టి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసినందుకు, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న గ్రామ పాలన అధికారి మద్రి శంకర్ 'గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా, పెద్దపల్లి జిల్లా గ్రామ పాలన అధికారుల సమాఖ్య' అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయాబ్ తహిసిల్దర్ , మల్యాల తిరుపతి, గిరిదావార్లు శ్రీమాన్, రమేష్, సిబ్బంది పాల్గొని సంతోషం వ్యక్తం చేసారు.

# పోటీకి సై అంటున్న ఇద్దరు కాంగ్రెస్ అబభ్యర్థులే..!

**-ఎవరు ఒక్కరు తగ్గిన ఆ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం.. కానీ..**
**-గెలుపెవరిదో చూద్దాం అంటున్న అభ్యర్థులు..**



**తెలుగు వెలుగు , అందోలు ప్రతినిధి:**
గ్రామపంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. ఏ పంచాయతీలో చూసిన కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరి నుండి నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. మంగళవారం నామినేషన్ లో రెండో దశ చివరిరోజు కావడంతో సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని పుల్కల్ మండలం పెద్దారెడ్డి పేట గ్రామపంచాయతీ పోరులో ప్రతిపక్షాలు పలు పార్టీల అభ్యర్థులు ఎవరు బరిలో లేరు.. కేవలం ఇద్దరూ అభ్యర్థులు మాత్రమే నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఆ ఇద్దరు అభ్యర్థులు కూడా కాంగ్రెస్ పార్టీ నుండి దాఖలు చేయడం సవాల్ గా మారిందని చెప్పవచ్చు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి కోరిన కేంద్ర ప్రభుత్వం,న్యాయస్థానాలు నిరాకరించాయి. ఎట్టకేలకు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని న్యాయస్థానాలు తీర్పునివ్వడంతో పంచాయతీ పోరు మొదలైంది. దీంతో పెద్దారెడ్డి పేట గ్రామపంచాయతీ మహిళ అభ్యర్థికి రిజర్వ్ అయింది. దీంతో సర్పంచ్ పోటీకి కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు బీసీ వర్గం నుండి కుమ్మరి అనుసూజ, ఎస్సీ వర్గం నుండి గత ఐదేళ్ల క్రితం ఉప సర్పంచ్గా గెలుపొందిన అంజయ్య లు నామినేషన్లు వేశారు. వీరికి ఎవరు పోటీలో లేకపోవడం చెప్పుకోదగ్గ విషయం.. కానీ ఇక్కడ ఎన్నికల్లో సర్పంచ్ పదవి విలువలను తెలిసే విధంగా తగ్గేదే లేదంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా కుమ్మరి అనుసూజ మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసమే డిఫెన్స్ లో పనిచేసే నా భర్త పదవికి రాజీనామా చేసి ఒక సంవత్సరం పాటుగా గ్రామ ప్రజల కోసం సేవ చేయడం.. గ్రామంలో సంవత్సరం పాటు సర్పంచులు పదవిలో లేకపోయినా తమ వంతు సహాయంగా సేవ చేస్తూ వచ్చాం , ప్రజల్లో మాకు మంచి గుర్తింపు ఉంది అన్నారు. గ్రామపంచాయతీ పోరిలో ఇద్దరం కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్నాం.. ప్రజలే ఎన్నికల్లో మాకు మంచి తీర్పునిస్తారని నమ్మకం మాకు ఉందని ఆమె ఈ సందర్భంగా ఓటర్ మహాశయుల తీర్పుకు కట్టుబడి ఉంటామని, నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. సతీమణి తో పాటు ఆమె భర్త మాజీ డిఫెన్స్ ఉద్యోగి లింగం మాట్లాడారు. ప్రజాసేవ కోసం ప్రభుత్వ ఉద్యోగం సైతం వదులుకొని గత ఆరేళు ్లగా ప్రజాసేవకు అంకితమయ్యామన్నారు. గత సంవత్సరం నుండి గ్రామంలో ఎన్నో పనులు చేసుకొచ్చామని ఆయన అన్నారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇక్కడి స్థానం మహిళకు రిజర్వేషన్ కావడంతో నా భార్య అనసూజ పోటీలో ఉందని ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు మమ్మల్ని గుర్తించి మాకు ఓటు వేస్తారనే నమ్మకం గట్టిగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు గ్రామంలో ఎవరి నోటా చూసినా లింగం భార్య అనసూజ వైపు మొగ్గు చూపుతున్నట్లు గ్రామ ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయని చెప్పుకోవచ్చు.? మరి 14వ తేదీ రోజు జరిగే ఎన్నికల ఫలితాల్లో ఎవరు ఈ పీఠం ఎక్కుతారు అనేది వేచి చూడాల్సిందే.!

# పోటాపోటీగా రెండవ దశ.. నామినేషన్ల జోరు



-పోరుకు సై అంటే సై అంటున్న అభ్యర్థులు







**తెలుగు వెలుగు , అందోలు ప్రతినిధి:**
అందోలు మండలం లో ఆదివారం నుండి గ్రామపంచాయతీ స్థానిక సమర పోరుకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది ఈ ప్రక్రియ మంగళవారం చివరి రోజు కావడంతో ఆందోలు నియోజకవర్గంలోని ఆందోల్ మండలం నుండి అక్సాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షబానా, తాలెల్మ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గంగాధర్ సునీత, డాకూర్ గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వసంత్ రెడ్డి , నేరేడుగుంట నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజిరెడ్డి.. రెబల్ గా రాజు పాటిల్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు సాయి కిరణ్ యాదవ్ ,వట్పల్లి మండలం సాయి పేట గ్రామం నుండి మహిళ అభ్యర్థి తోపాటు బిజెపి, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులతో పాటు.. వార్డు మెంబర్లు నామినేషన్లను ఆయా క్లస్టర్ పరిధిలోని ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ నామినేషన్ వేసేందుకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు దేవాలయాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభించి ర్యాలీగా కొనసాగి వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఇక నామినేషన్ల పర్వం ముగిసింది. రేపటినుండి బరిలో నిలిచిన అభ్యర్థులను బుజగింపులా లేక..?.అభ్యర్థులు సమర్పించిన పత్రాలు పరిశీలన అధికారులు చేపట్టనున్నారు. అన్ని సరైన పత్రాలు ఉన్న అభ్యర్థులు బరిలో ఉంటారని వారికి గుర్తులు కేటాయించడం జరుగుతుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# తాలెల్మ సర్పంచ్ అభ్యర్థి బరిలో మహమ్మద్ ఖలీల్ ఫరీదా బేగం

- అలుపెరగని పోరాటం మహమ్మద్ ఖలీల్
- ఈ సారైనా సర్పంచ్ పదవి దక్కనుందా..?



సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం తాలెల్మ గ్రామానికి చెందిన ఖలీల్ ఫరీద బేగం మంగళవారం సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ నేను ఆటో నడిపించుకుంటూ సాదాసీదా జీవితం గడుపుతున్నాను ప్రజాసేవ చేయాలనే ఆయన ఆశయంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాను డబ్బు బలం ముందు నేను వెనుకబడి పోతున్నానని ఆవేదన వ్యక్తంచేశారు గతంలో అప్పటి టిఆర్ఎస్ పార్టీలో బడా నాయకులు లేని సమయంలో పార్టీ లో చేరి గ్రామ స్థాయిలో సేవలందించానని తెలిపారు సర్పంచ్ పదవికి పోటీ చేసి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను బడా నాయకుల ముందు నిలువలేక పోయానని అన్నారు ఆ సమయంలో టిఆర్ఎస్ పార్టీలో పెద్దపెద్ద నాయకులు చేరడంతో ఆయనకు పొమ్మనలేక పొగ పెట్టినట్టు చేశారని ఆయన తెలిపారు రెండవసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశానన్నారు అ ఎన్నికల అనంతరం
బిజెపి పార్టీలో చేరి పార్టీ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొంటూ పార్టీని అందోలు నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నానని తెలిపారు ఇప్పుడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాలెల్మ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు ఈ సారైనా గ్రామ ప్రజలు నన్ను ఆదరించకపోతార అని ఎదురుచూస్తున్నారు నాకు డబ్బులు ఖర్చు పెట్టి గెలిచే స్తోమత లేదని గ్రామ ప్రజలందరికీ తెలుసు నేను గ్రామ ప్రజల సేవ చేయడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చాను
ఒక్కసారి ప్రజాసేవ చేసే అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు

# మునుగోడు నియోజకవర్గం లో ఊరి బయటే వైన్ షాపులు

**- ఒంటి గంటకే షాపులు ఓపెన్**

మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాపుల నిర్వహణ విషయంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సూచనల ప్రకారమే మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు ఊరి బయటే వైన్ షాపులను ఓపెన్ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే విక్రయాలు మొదలు పెట్టారు.. సాయంత్రం 6 గంటలకు పర్మిట్ రూంలోకి అనుమతిస్తున్నారు..
మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజమానులకు బెల్ట్ షాపులు నిర్వహించొద్దని సిండికేట్ అవ్వకూడదని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించొద్దని పలు సూచనలు చేశారు రాజ్ గోపాల్ రెడ్డి గారు. వీలైతే స్థానికంగా ఉన్న వ్యక్తులే మద్యం టెండర్లు వేసి దక్కించుకునేలా ప్రోత్సహించారు.. మద్యం టెండర్ల డ్రాలో కొన్ని మద్యం షాపులు స్థానికులు మరికొన్ని స్థానికేతరులు దక్కించుకున్నారు..

**మద్యం షాప్ టెండర్లు దక్కించుకున్న యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి గారు**

మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులతో హైదరాబాదులోని తన నివాసంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో మద్యం షాపులను మధ్యాహ్నం 1:00 తర్వాత తెరవాలని, 6 గంటల నుండి పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలని, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించొద్దని సూచించారు. రాజగోపాల్ రెడ్డి గారు సూచించిన అంశాలకు లోబడి మద్యం షాపులు నిర్వహిస్తామని మాట ఇచ్చారు మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు.. ఈరోజు నుండి నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త మద్యం షాపులు ఓపెన్ అయ్యాయి.. మునుగోడు నియోజకవర్గం లోని మండలాలలో ఊరి బయటే మద్యం దుకాణాలను ప్రారంభించి మధ్యాహ్నం 1:00 గంటల నుండి విక్రయాలు ప్రారంభించారు.

**అధిక తాగుడు వద్దు ఆరోగ్యమే ముద్దు అనే రాజగోపాల్ రెడ్డి గారి సంకల్పానికి మద్దతుగా మద్యం షాప్ ల యజమానులు**

ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా దొరికే మద్యం వల్ల ఎంతోమంది యువకులు తాగుడుకు బానిసై తమ జీవితాలను అర్థాంతరంగా ముగిస్తున్న తీరును చూసి, విచ్చలవిడిగా మద్యం సేవించి గ్రామాలలో అకారణంగా ఘర్షణలకు తావిస్తున్న తీరును చూసి, మద్యానికి బానిసై అనారోగ్యాలకు గురై ప్రజలు చనిపోతున్న సంఘటనలు చూసి చలించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు బెల్ట్ షాపులను నిర్మూలించారు.. బెల్ట్ షాపులకు నిర్మూలించిన గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయించారు.. దీంతో గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణ ఏర్పడి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్రైమ్ రేటు తగ్గింది.. కొత్తగా మద్యం టెండర్ల ప్రక్రియ మొదలవగానే టెండర్ల ప్రక్రియలోనే మునుగోడులో మద్యం షాపుల నిర్వహణ, మద్యం నియంత్రణపై సూచనలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు... మునుగోడులో మద్యం షాపులు నిర్వహించాలనుకునే వాళ్ళు తాము సూచించిన పద్ధతిలోనే నిర్వహించాలని బహిరంగంగా చెప్పారు.. ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నబిన్నం చేస్తున్న మద్యం అధిక తాగుడు కు కళ్లెం వేయడానికి మద్యాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.. రాజగోపాల్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయానికి మద్యం షాపుల యజమానులు తోడ్పాటును అందిస్తూ మద్యం షాపులను నిర్వహించడానికి ముందుకొచ్చారు.. మద్యం షాపుల నిర్వహణ నియంత్రణ విషయంలో రాజగోపాల్ రెడ్డి గారి సంకల్పానికి మద్యం షాపుల యజమానులు అందిస్తున్న తోడ్పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయంగా మారనున్నది..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం డిసెంబర్ 3 2025

# రాష్ట్రస్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థినికి సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని జి. జీవనజ్యోతి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇన్స్పైరింగ్ మానక్ అవార్డ్స్ లో తన ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్ పి.జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థిని చూపించిన విజ్ఞానకరమైన ఆసక్తి, పరిశోధన నైపుణ్యం, కృషి ఈ విజయానికి బలమైన కారణమని, రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల తరఫున జీవనజ్యోతికి, మెంటర్ టీచర్ సుధారాణికి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ తల్లికి ఘనంగా భక్తుల బోనాలు

- ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ఆలయ ఈవో ఎల్. రమాదేవి





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం అమ్మవారికి భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. సోమవారం భీమేశ్వర స్వామి దర్శనం చేసుకుని, మంగళవారం ప్రత్యేకంగా అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకోవడం భక్తుల ఆనవాయితీ.. అందులో భాగంగా భక్తులు బదిపోచమ్మ అమ్మవారికి పట్నాలు, కల్లు,బెల్లం శాఖలు వివిధ మొక్కులను సాంప్రదాయంగా బోనాలు సమర్పించి చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో ఎల్ రమాదేవి ప్రత్యక్షంగా క్యూలైన్లను పరిశీలించి, ఆలయాన్ని సందర్శించి, సమస్యలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆలయ సిబ్బందిని ఆదేశిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో ఏఈఓ జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేములవాడలోని ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వేములవాడలోని ప్రైవేట్ ఆసుపత్రులను మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరు, సీఈఏ ఆక్ట్ ప్రకారం నిబంధనలను అనుసరించి డాక్టర్ల పేర్లు, ఆసుపత్రిలో పనిచేసే స్టాఫ్ వివరాలు నమోదును సమీక్షించి, ధరల వివరాలు, ఆసుపత్రికి సంబంధించిన ఫైర్ సేఫ్టీ, రిజిస్ట్రేషన్, వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్లను రిసెప్షన్ కౌంటర్ యందు ప్రదర్శించాలని సూచించారు. వ్యాధిగ్రస్తులకు వసతి సౌకర్యాలపై, మెరుగైన వైద్య సేవలతో పాటు వసతి సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులకు రిజిస్ట్రేషన్, అనుమతి లేని ఎడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంపత్ కుమార్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలవేళ వీణవంక మండల కాంగ్రెస్ కి భారీ షాక్

- కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరిన మహిపాల్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక డిసెంబర్ 2**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు ఎదురు దెబ్బ తగిలింది. హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలం కిష్టంపేటకు చెందిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిద్ధపల్లి మహిపాల్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చాలా కష్టపడుతున్నారని, ఆయనకు నా వంతు సహాయం అందించాలని స్థానిక సంస్థల ఎన్నికలో అన్ని గ్రామాల సర్పంచ్ లు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని కాంగ్రెస్ పార్టీ కి డిపాజిట్ కూడా రాదు అని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల అభివృధి జరుగుతుంది అని పార్టీలో చేరాను అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు బండారి ముత్తయ్య య్య బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఎన్టిపిసిలో షీటీం అవగాహన సదస్సు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 2:**



రామగుండం సి.పి. ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ ఇన్చార్జి ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో ఎన్టీపీసీ టీటీఎస్ లోని సచ్ దేవా హై స్కూల్, కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ.. మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని అంటారు. అమ్మాయిల జోలికి వెళ్తే ఎలాంటి చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని.. వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని వివరించారు. అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, ప్రిన్సిపాల్ జ్ఞాన్ చంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకాన్ని పునరుద్ధరించాలి

- టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకాన్ని ప్రభుత్వం పునరుద్ధరించాలని టియుడబ్ల్యూజే రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ డిసెంబర్ 3న హైదరాబాదులో తలపెట్టిన టీయూడబ్ల్యూజే మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహా ధర్నాను యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రేగుల దేవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ రాపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ దూలం సంపత్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, ఉల్లెందుల మల్లేశం, సయ్యద్ పాష, జర్నలిస్టులు గడిల ప్రవీణ్ కుమార్, ఏంఏ కలీం పాషా, గంప మహేష్, తోట అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

19 ఏళ్ల పండితుడు వేదమూర్తి దేవావ్రత్ మహేశ్ రేఖీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దండక్రామ పారాయణాన్ని పూర్తి చేసిన క్రమంలో ఆ కుర్రాడిని ప్రధాని మెచ్చుకున్నారు. శుక్ల యజుర్వేదంలోని మధ్యాంధినిలో ఉన్న సుమారు 2000 మంత్రాలను ఆ యువకుడు పారాయణం చేశారు. వరుసగా 50 రోజుల్లో ఆ మంత్రాలను అతను వల్లించాడు. ఇదో గొప్ప ఘనత అని ప్రధాని మోదీ తన ప్రశంసలో పేర్కొన్నారు. రాబోయే తరాలు ఈ అద్భుత ఘనతను గుర్తుంచుకుంటాయని అన్నారు. భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుర్రాడు సాధించిన ఘనతను గర్విస్తారన్నారు. ఎటువంటి అవరోధాలు లేకుండా శుక్ల యుజుర్వేదంలోని 2 వేల మంత్రాలను ఆ యువకుడు పఠించినట్లు చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

- పరిస్థితి విషమం.. ఆసుపత్రికి తరలింపు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని రెండో బైపాస్ రోడ్ లో మంగళవారం ఆటో బైక్ ఢీకొని రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన పూజారి తన ద్విచక్ర వాహనంపై సుభాష్ నగర్ నుండి బైపాస్ రోడ్డుకు వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టి అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి పంపించారు. ఇదిలా ఉండగా గత కొద్ది రోజుల క్రితం ఇదే ప్రాంతంలో పట్టణానికి చెందిన యువకుడు బైక్ అదుపుతప్పి కాలువలో పడి మృతి చెందడం జరిగింది. ప్రమాదానికి వేగం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన చోట ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు తన సిబ్బందితో ప్రమాదాల నివారణకై స్టాపర్ బోర్డులను ఏర్పాటు చేశారు.

# పేదలకు అన్నదానంతో పాటు పండ్లు, స్వీట్ల పంపిణీ




- 1685 రోజులుగా నిరంతర సేవలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1685 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు పండ్లు స్వీట్ల పంపిణీ చేపట్టారు. పుట్టినరోజు, పెళ్ళిరోజు ఇతరత్రా కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, గొంగళ్ల రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, నంది సాయికుమార్, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్ పాల్గొన్నారు.

# నూతన జంటకు వంట సామాగ్రి అందజేత




**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 2**

మంథని బీచేయూత మంత్రపురి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంథని మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన నూతన జంటకు మంగళవారం వంట సామాగ్రి ని అందించారు. మంథని పట్టణానికి చెందిన 1989 ు 90 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ వారు ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నూతన జంటకు వంట సామాగ్రిని అందించారు. చేయూత మంత్రపురి సంస్థ ద్వారా తమకు వంట సామాగ్రిని అందించిన పట్ల నూతన దంపతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో సంస్థ సభ్యులు కోటయ్య, నన్నే గారి రాము, కొమురోజు మధు, పెండం నరేందర్, తోట సత్యం, మంథని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నాటిక పోటీలకు ఎంపిక



అఖిల భారత సివిల్ సర్వీసెస్ నాటికల పోటీలో అగస్టీన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రభుత్వ వైద్య కళాశాల కరీంనగర్ రచించి, దర్శకత్వం వహిస్తూ నటించిన విద్యా, వైద్యం పై అవగాహన అనే నాటిక తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయి కి ఎంపిక అయ్యింది. ఈ నాటికలో రేష్మ హెల్త్ ఎడ్యూకేటర్, వసంత కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్, రుక్సానా ఆఫీస్ సూపరిండెంట్, ఇందిర హెల్త్ సూపర్ వైజర్ లు నటించారు. ఈ సందర్భంగా వారిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈ నాటిక లో పాల్గొన్న వారికి ప్రభుత్వ వైద్య కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్, డాక్టర్ శంతన్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ లు అభినందనలు తెలియజేశారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం డిసెంబర్ 3 2025

# రిటర్నింగ్ అధికారులకు శిక్షణ



**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. అంతకముందు రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ స్వీకరణ సామాగ్రిని అందజేశారు. నామినేషన్ స్వీకరణ పై శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో మాట్లాడుతూ..
జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు
నామినేషన్ల స్వీకరణ కేంద్రములను మండల పరిధిలోని మడిపల్లి మాచనపల్లి కోరపల్లి బిజిగిరి షరీఫ్ తనువుల వావిలాల కేటాయించినట్లు తెలిపారు. రేపటినుండి అనగా 3 మూడవ తేదీ నుంచి గ్రామపంచాయతీ సర్పంచ్ , వార్డు మెంబర్లకు నామినేషన్లు కేంద్రాల్లో స్వీకరించనున్నట్లు చెప్పారు. ఇక్కడ రిటర్నింగ్ అధికారులు ఉన్నారు.

# గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచుల గెలుపే నా ధ్యేయం వోడితల ప్రణవ్..



**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచుల గెలుపే నా ధ్యేయం పనిచేయనున్నట్లు హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ తెలిపారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని 20 గ్రామ పంచాయతీలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి పేద ప్రజల అభ్యున్నతికి చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినట్లు చెప్పారు. గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అందరూ ఐక్యతగా ఉండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి ఓటర్ ను కలుసుకొని ఓటు వేయమని కోరాలని, గ్రామాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వివరించాలని తెలిపారు.పోటీ చేసిన అభ్యర్థులు గెలవడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయునికి సన్మానం




**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో బిర్లా ప్లానిటోరియం నందు నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ఎంపీపీ ఎస్ కోరపల్లి పాఠశాల నుండి గుడిమళ్ల బలరాం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికగా జమ్మికుంట మండలంలోని ఎస్జిటి టీచర్ల ఫోరంఆధ్వర్యంలో జమ్మికుంట మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ మంథని హేమలత అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... గుడిమళ్ల బలరాం సేవలను కొనియాడారు. ఆయన మరిన్ని అవార్డులు రావాలని ఆ విధంగా పనిచేయాలని కోరారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. అవార్డు గ్రహీత గుడిమళ్ల బలరాం తనను సన్మానించిన ప్రతి ఒక్క టీచర్ ను పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ నాగరాజు,ఎండి రజాక్ పాషా, .నాగరాజు, కుమారస్వామి,.రాజరెడ్డి, రవి, %u%వేణుగోపాల్, తిరుపతి, రాజు ,అజ్మీర తిరుపతి తోపాటు సిఆర్పి రవి పాల్గొన్నారు.

# రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

**అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**
రోహింగ్యా శరణార్థులను వెనకేసుకుని వచ్చేలా పిటిషన్ దాఖలు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. రోహింగ్యాల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టుకీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి.. న్యాయస్థానం అసాధారణ రక్షణలు కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా 'వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా' అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. 'ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?' అని వ్యాఖ్యానించింది.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

– సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు.
మంగళవారం జమ్మికుంట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు
.ఈ సమావేశానికి వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ ...ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎర్రజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి అత్యధిక స్థానాల్లో గెలిపించాలన్నారు.

**మానేరు చెక్ డాం ఘటనపై జ్యూడిషియల్ విచారణ చేయాలి**

పది రోజుల క్రితం తనుగుల గ్రామ సమీపంలోని మానేరు వాగు పై నిర్మించిన చెక్ డాం ధ్వంసమైన ఘటనపై జ్యుడీషియల్ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.
గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో మానేరు వాగులో 24 కోట్లతో చెక్ డ్యామును నిర్మించారని, రాత్రికి రాత్రి చెక్ డాం ఎలా కృంగిపోయిందో విచారణ చేపట్టి దోషులను బహిర్గతం చేసి, కఠినంగా శిక్షించాలి అన్నారు. రైతులకు మత్స్యకారుల ఉపాధికి ఎంతగానో ఉపయోగపడే ఈ చెక్ డాం ధ్వంసం కావడంతో నీళ్లు లేక తమ భూముల్లో పంటలు పండే పరిస్థితులు ఉండవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.చెక్ డాం ధ్వంసం పై అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకోవడం కాకుండా రైతుల పక్షాన నిలబడాలన్నారు.ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్రమైన లోతైన దర్యాప్తు జరపాలన్నారు. తమ వ్యాపారానికి అడ్డుగా ఉందని చెక్ డాంను కూల్చివేశారా లేక నాసిరకం పనులతో నిర్మించడం మూలంగా కూలిందా అనే విషయాలు పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. విచారణను వేగవంతం చేసి ఘటనకు బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, బైరం సమ్మయ్య, కుసుమ రవి తదితరులు పాల్గొన్నారు.
2

# మద్యం సేవించి వాహనం నడిపేటప్పుడు భార్యా పిల్లలను గుర్తు చేసుకోండి

» మద్యం సేవించి వాహనం నడుపుడు మీకు ప్రమాదకరం మీ తోటి వాహనదారుని కూడా ప్రమాదకరం
» ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




**గజ్వేల్ డిసెంబర్ 02 తెలుగు వెలుగు**
మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు మంగళవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించిన గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 32 మంది వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన డ్రైవర్ల పై 10 వేల జరిమానా కోర్టులో విధించడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సైలెన్సర్ మార్ఫింగ్, ఎగుడు దిగుడు నెంబర్ ప్లేట్స్, డ్రైవింగ్ లైసెన్స్, మద్యం సేవించి వాహనాలు నడిపే వాటిపై ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో భక్తి శోభాయమనంగా – రెండు ప్రాంతాల్లో అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 తెలుగు వెలుగు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భక్తి పారవశ్యంతో ముగిసిన రెండు ప్రత్యేక కార్యక్రమాల్లో బిజెపి నాయకులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి పాల్గొని భక్తుల నుంచి ప్రత్యేక అభినందనలు అందుకున్నారు. రావినారాయణ రెడ్డి నగర్ ఫేస్–3లో వీర్రాజు గురు స్వామి, పూజ, గోపి గురు స్వామి ఆధ్వర్యంలో, సోమేస్ గురు స్వామి ఆశీస్సులతో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా జరిగింది. అధ్యక్షులు డొక్కది భాస్కర్, సన్నిధానం స్వాములు రవి గురుస్వామి, వెంకట్ రాజు గదస్వామి, భైరవ స్వామి, అనంతలక్ష్మి స్వామి, వెంకటరమణ స్వామి, శ్రీను స్వామి, దుర్గ ప్రసాద్ స్వామి, నారాయణ స్వామి, కృష్ణ స్వామి, శివకుమార్ స్వామి, శ్రీకాంత్ స్వామి, సుష్మ స్వామి, కార్తీక్ స్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని భక్తిసోపానంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన కార్పొరేటర్ రావుల శేషగిరి అయ్యప్ప స్వామి సేవను అభినందిస్తూ భక్తులకు మంగళాశీస్సులు అందించారు.



అదేవిధంగా, షాపూర్ నగర్‌లోని శ్రీ నల్ల పోచమ్మ–ఎల్లమ్మ తల్లి దేవాలయంలో జరిగిన అయ్యప్ప స్వామి బిక్ష కార్యక్రమంలో కూడా కార్పొరేటర్ రావుల శేషగిరి, సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. ప్రాంతీయ భక్తులు, యువ గురుస్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కుత్బుల్లాపూర్ వ్యాప్తంగా అయ్యప్ప భక్తి తరంగం అలుముకున్న ఈ రెండు కార్యక్రమాల్లో ప్రజలతో కలిసిన నాయకుడు రావుల శేషగిరి పాల్గొనడం భక్తుల నుంచి విశేష స్పందనను సంతరించుకుంది.

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్



» తొగుట సీఐ లతీఫ్–

**రాయపోల్ డిసెంబర్ 02, తెలుగు వెలుగు**
ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి భరోసా కల్పిస్తూ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.స్థానిక ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని రాంసాగర్, వడ్డేపల్లి తోపాటు పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించడానికే గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రజలు నిర్భయంగా పోలింగ్‌లో పాల్గొనాలని తెలిపారు.ఎన్నికల నియమావళిని ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడరాదని ప్రజలను హెచ్చరించడమైనది. ఎవరైనా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా సంబంధిత మండల తహసీల్దార్, పోలీస్ వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు.ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై కే మానస, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కవింధర్ కు ఘన నివాళి

**గజ్వేల్ డిసెంబర్ 02, తెలుగు వెలుగు**
ఎన్ ఎస్ యు ఐ నాయకుడు కీర్తీ శేషులు కవీందర్ 11 వ వర్థంతి సందర్భంగా మంగళవారం గజ్వేల్ మాత శిశు ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కవీందర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కొమరవెల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి తుప్పతి అంజయ్య కురుమ, కవిందర్ సోదరుడు సత్తయ్య, మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో క్రియాశీల పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీలో అందరి మన్నన పొంది గత 11 సంవత్సరాల క్రితం అకాల మరణం చెందిన కవీందర్ లేని లోటు తీరనిది అని వారి వర్ధంతి సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు

# నాలాంటి ఉద్యమకారుడికి అవకాశం ఇవ్వండి

» బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జీడిమెట్ల జలంధర్



**గట్టుప్పల నవంబర్ 2 తెలుగు వెలుగు**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించానని. నాలాంటి ఉద్యమకారుడికి ప్రజలందరూ ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని చీకటిమామిడి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జీడిమెట్ల జలంధర్ కోరారు మంగళవారం చీకటి మామిడి గ్రామంలో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా జలంధర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ఎంతో ఉద్యమించానని. గ్రామ ప్రజల కోసం నిరంతరం సేవ చేసేందుకు ముందు ఉంటానని అన్నారు. ప్రజలకు ఏ పద వచ్చిన కంటికి రెప్పల కాపాడుకుంటానని అన్నారు. ప్రజలందరూ తనను గెలిపిస్తే . యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతుగా ముందుంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు

# అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ

» దూలపల్లిలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన 18వ మహా పడి పూజా కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 తెలుగు వెలుగు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి రామాలయం వద్ద గురుస్వామి శేఖర్ యాదవ్, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమం భక్తి పర్వదినంగా జరిగింది. ఈ వేడుకలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ ప్రత్యేక అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి పడి పూజలలో పాల్గొనడం ఎంతో ఆనందకరమని, ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలధారులు భక్తి భావంతో నిర్వహించే ఈ మహోత్సవం సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. భక్తుల్ని ఆశీర్వదించిన స్వామివారికి నమస్కారాలు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రవీందర్ యాదవ్, డప్పు కిరణ్, భారత్ కుమార్, అలాగే నాయకులు రఘునాథ్, రాకేష్, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విధాత తొలి కాపీ సిద్ధం



**తెలుగు వెలుగు సినిమా**

Abc ప్రొడక్షన్ పతాకం పై భాస్కర్, కోటేశ్వర రావు, ప్రధాన పాత్రదారులుగా మణికంఠ రాజేంద్ర బాబు దర్శకత్వం లో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించిన చిత్రం విధాత. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని తొలి కాపీ తో సిద్ధమైంది.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత భాస్కరాచారి మాట్లాడుతూ “ఇది ఒక వైవిధ్య భరిత మైన చిత్రం. ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రం రూపొందించడం జరిగింది. ఈ చిత్రంలో పాత్రలన్నీ చాలా సహజ సిద్ధంగా ఉంటాయి. సంగీత పరంగా కూడా మా చిత్రానికి మంచి మార్కులు ప్రేక్షకులు వేస్తారని ఆశిస్తున్నాను. ఈ చిత్రాన్ని అతి త్వరలో మీ ముందుకు తీసుకురానున్నాము. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను. అని అన్నారు.

చిత్ర దర్శకుడు రాజేంద్ర మాట్లాడుతూ”మా నిర్మాత నా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. ఈ చిత్రంలోని ప్రతి పాత్ర ఓ కొత్త కోణాన్ని వెలుగు చూస్తుంది. ఈ చిత్రంలో నటీనటులు న్యాచురల్ గా నటించారు. ఈ చిత్రం ప్రస్తుత పనులన్నీ పూర్తయ్యాయి. సెన్సార్ కి సిద్ధమైంది. ఈ చిత్రం మాకు మా ప్రొడ్యూసర్ కి మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను. అని అన్నారు.

సుమ ,రాఘవేందర్ రెడ్డి, చిన్ని, దినకర్, అప్పల బట్ల సురేష్ ,ఉదయ్ కుమార్, తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: డ్రమ్స్ రాము,
డాన్స్: బాలు ,
కో డైరెక్టర్లు: అప్పల బట్ల సురేష్, కురుగొండ రాజా, మంజునాథ్ ,చంద్రశేఖర్ నాయుడు
సింగర్స్: సింధుజ శ్రీనివాసన్, నందకిషోర్
నిర్మాత: అప్పిన పల్లె భాస్కరాచారి ,
దర్శకత్వం: మణికంఠ రాజేంద్ర బాబు MFA

# ఇండియన్, తెలుగు ఆడియన్స్ కోసం కంటెంట్ క్రియేట్ చేస్తాం: కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రెస్ మీట్ లో డైరెక్టర్ యూ ఇన్-షిక్






**తెలుగు వెలుగు సినిమా**

న్యూఢిల్లీలోని కొరియా రిపబ్లిక్ రాయబార కార్యాలయం, కొరియన్ ఫిల్మ్ కౌన్సిల్ భాగస్వామ్యంతో, హైదరాబాద్‌లోని కొరియా గౌరవ కాన్సులేట్ జనరల్ మూడవ కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను లాంచ్ చేసింది. ఈ కార్యక్రమం 2025 డిసెంబర్ 1న, బంజారా హిల్స్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్‌లో జరిగింది.

అన్ని వయస్సుల వారికి ఉచిత ప్రవేశం కలిగిన ఈ వేడుకలో వివిధ జానర్లకు చెందిన ఆకట్టుకునే కొరియన్ సినిమాలను ప్రదర్శించారు. అలాగే, సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన స్టాల్స్‌లో ఫేస్ పెయింటింగ్, హాంబోక్ ట్రైయల్స్, కొరియన్ కాలిగ్రఫీ, కొరియన్ నాట్స్, థీమ్ ఫోటో జోన్లతో కొరియన్ సంస్కృతిని ఎక్స్ పీరియన్స్ చేసే ప్రత్యేక ఆకర్షణలు వున్నాయి.

ఈ ఏడాది ఫెస్టివల్‌కు మరింత ప్రత్యేకత ఉంది. ప్రముఖ కొరియన్ దర్శకుడు, నిర్మాత యూ ఇన్-షిక్ స్వయంగా హాజరై అభిమానులతో మీట్-అండ్-గ్రీట్, ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొన్నారు.

యూ ఇన్-షిక్ ఎక్స్‌ట్రార్డినరీ అటార్నీ వూ, డాక్టర్ రొమాంటిక్, వాగబాండ్ వంటి అద్భుతమైన కొరియన్ డ్రామాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన ప్రముఖ దర్శకుడు. ఆయన పర్యవేక్షణలో తెరకెక్కిన పలు సిరీస్‌లు అంతర్జాతీయంగా విశేషమైన అభిమానం సంపాదించాయి.

ప్రెస్ మీట్ లో కొరియన్ డైరెక్టర్, ప్రొడ్యూసర్స్ యూ ఇన్-షిక్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇండియా కి రావడం ఇదే మొదటిసారి. హైదరాబాద్ బిర్యానీ సూపర్ గా ఉంది. నాకు చాలా నచ్చింది. ఇక్కడ కొంతమంది ప్రేక్షకులు ని కలిసాను. వాళ్ళు నా నేను చేసిన సినిమాలు, డ్రామాలు అన్ని చూశారు. ప్రతిదాని గురించి చాలా డీటెయిల్ గా మాట్లాడుతున్నారు. ఇది నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. భవిష్యత్తులో తప్పకుండా ఇండియన్, తెలుగు ఆడియన్స్ కోసం సినిమాలు నిర్మించాలని భావిస్తున్నాను.

కొరియన్ యాక్టింగ్ అంబాసిడర్ మాట్లాడుతూ..హైదరాబాద్ రావడం చాలా ఆనందంగా ఉంది. చుక్కపల్లి సురేష్ గారికి థాంక్యూ. కొరియన్ టాప్ డైరెక్టర్ ప్రొడ్యూసర్ యూ ఇన్-షిక్ గారితో ఈ వేదికని పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో కల్చర్, ఎంటర్టైన్మెంట్ రంగంలో కొరియా ఇండియా కొలాబరేషన్ లో వర్క్ చేస్తాయని ఆశిస్తున్నాను.

కొరియా గౌరవ కాన్సుల్ జనరల్ సురేష్ చుక్కపల్లి మాట్లాడుతూ.. కల్చరల్ గా ఇండియా కొరియా మధ్య చాలా సారూప్యత ఉంటుంది. వాళ్ళందరూ మనలాగే చాలా ఫ్యామిలీ ఓరియెంటెడ్ గా ఉంటారు. పెద్దలకి, కల్చర్ కి, మూలాలకి గౌరవిస్తారు. అయోధ్య లో కొరియా ప్రిన్సెస్ పేరుతో మెమోరియల్ ఉంది. ప్రతి ఏడాది 50వేల మంది కోరియన్స్ అయోధ్యని సందర్శిస్తారు. వాళ్ళ పూర్వికులు ఇక్కడ నివసించారనేది వారి నమ్మకం. ఇండియాకి లార్జెస్ట్ వ్యువర్స్ షిఫ్ ఉంది. కొరియన్ వెబ్ సిరీస్ సినిమాలు తెలుగు హిందీలో ట్రాన్స్లేట్ అవుతున్నాయి. ఇండియాలో పిల్లలు, గృహిణులు కొరియన్ డ్రామాలు చూస్తున్నారు. యూ ఇన్-షిక్ గారు చేసిన వెబ్ సిరిస్ లు, షోల గురించి ఇక్కడ ప్రేక్షకులు చాలా వివరంగా మాట్లాడుతున్నారు. అక్కడ మేకర్స్ హైదరాబాదులో సూట్ చేసుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలనేది మా ఉద్దేశం. ఈ రోజుల్లో కొరియా షూటింగ్ కి చాలా ఎక్స్పెన్సివ్ అయింది. మనం బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి అద్భుతమైన సినిమాలు హైదరాబాద్ లోనే చేశాం. ఇక్కడ అన్ని రకాలుగా సౌకర్యాలు వున్నాయి. ఇండియన్, కొరియన్ కొలాబరేషన్ లో భవిష్యత్ లో ప్రాజెక్ట్ రావాలని కోరుకుంటున్నాం.

# ‘అఖండ 2’లో చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. సినిమా థియేటర్స్ లో అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది: హీరోయిన్ సంయుక్త



**తెలుగు వెలుగు సినిమా**

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా ‘అఖండ 2: తాండవం’. రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ‘అఖండ 2: తాండవం’ 2%ఐ, 3ఐ% రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ సంయుక్త విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

తెలుగులో ఎక్కువ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న హీరోయిన్స్ లో మీరే కనిపిస్తున్నారు.. ఎలా అనిపిస్తుంది?

-ఆనందంగానే ఉంది. విరూపాక్ష తర్వాత చాలా సినిమాలు వచ్చా.యి నేను మాత్రం సెలెక్టెడ్ గా చేస్తున్నాను. బింబిసారా, విరూపాక్ష, సార్ భీమ్లా నాయక్ ఒకేసారి సైన్ చేశాను. అయితే రిలీజ్ టైమ్స్ డిఫరెంట్ గా అయ్యాయి. తర్వాత స్వయంభు, నారీ నారీ, ఆ తర్వాత అఖండ 2 సైన్ చేశాను. ఆ తర్వాత పూరి గారి సినిమా చేశాను.

-ప్రతి కథలో కంటెంట్ నచ్చి చేస్తున్నాను. ఇలాంటి కథ ప్రేక్షకులు ఇష్టపడతారు, వారికి నచ్చుతుంది అని ఉద్దేశంతోనే చేస్తాము. అది ఫైనల్ గా ఆడియన్స్ కి నచ్చితే వెరీ హ్యాపీ.

అఖండ2 ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు?

-డైరెక్టర్ గారు ఈ కథ గురించి చెప్పారు. ముందు డేట్స్ ఉన్నాయో లేదో మా టీం ని అడిగాను. లేవని చెప్పారు. ఎలాగైనా ఈ సినిమా చేయాలని చెప్పాను. అప్పుడు వాళ్ళు డేట్స్ అడ్జస్ట్ చేశారు. బోయపాటి గారు చాలా గ్రేట్ విజన్ తో ఈ సినిమా తీశారు. మన ఇమాజినేషన్ కి మించి ఉంటుంది.

ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

-ఈ సినిమాలో నా క్యారెక్టర్ వెరీ ఇంపార్టెంట్ సీక్వెన్స్ లో చాలా కీలకంగా ఉంటుంది. నా క్యారెక్టర్ స్టైలీష్ గా వుంటుంది. సినిమాలో సాంగ్ చేయాలని చెప్పారు. నాకు నిజంగా ఆ పాట విన్న తర్వాత చాలా నెర్వస్ గా అనిపించింది. అంత మాస్ సాంగ్ నేనెప్పుడూ చేయలేదు. తప్పకుండా సాంగ్ ని అద్భుతంగా చేయాలని నిర్ణయించుకున్నాను. రెండు రోజులు ప్రాక్టీస్ తర్వాత నా మోకాలు సహకరించలేదు. తర్వాత ఫిజియోథెరపీ తీసుకున్నాను ఆడియన్స్ థియేటర్స్ కి వచ్చిన తర్వాత వాళ్లని ఎంటర్టైన్ చేయాలి. అదే నా ఫైనల్ గోల్. నా క్యారెక్టర్ ఎందులో చాలా స్టైలిష్ గా ఉంటుంది.

బాలయ్య గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

-బాలయ్య గారు చాలా ఫ్రెండ్లీ పర్సన్. ఆయన్ని తొలిసారి ఒక యాడ్ షూట్ లో కలిసాను. అప్పుడే నేను ఎంతో పరిచయం ఉన్న మనిషి లాగా మాట్లాడారు. ఆయన డైరెక్టర్ యాక్టర్. డైరెక్టర్ ఏది చెప్తే అది చేస్తారు. ఆయనలో ఆ క్వాలిటీ నాకు చాలా నచ్చింది. ఆయనతో పని చేయడం చాలా కంఫర్టబుల్ గా ఉంటుంది.

-బాలయ్య గారికి బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ అంటే చాలా పాషన్ . ఆయన చాలా అంకితభావంతో అక్కడ పనిచేస్తున్నారు. తొలిసారి కలిసినప్పుడే క్యాన్సర్ కి అవగాహన కల్పించే ఒక కార్యక్రమానికి వెళ్ళమని చెప్పారు.

వైజాగ్ ఈవెంట్ లో జరిగిన ఒక వీడియో మీమ్ గా వైరల్ అయింది.. అది మీ దృష్టికి వచ్చిందా ?

-వచ్చింది. దానికి సంబంధించిన ప్రతి మీమ్ సేవ్ చేసుకున్నాను. ఆయనకు చూపించినప్పుడు చాలా సరదాగా నవ్వుకున్నాం. మీమ్స్ మనం క్రియేట్ చేయలేం. అవి ఆర్గానిక్ గా క్రియేట్ అవ్వాలి.

తమన్ గారి మ్యూజిక్ ఎలా ఉండబోతుంది?

-ఇప్పటివరకు రిలీజ్ అయిన పాటలు అన్నిటికీ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇందులో పాటలు లార్డ్ శివ కి ట్రిబ్యూట్ లాగా ఉండబోతున్నాయి. తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందులో సంస్కృతంలో వినిపించే పదాలు అద్భుతమైన సాహిత్యం ఒక ట్రాన్స్ లో తీసుకెళ్తాయి

మీకు బాలయ్య గారు ఇష్టమైన సినిమా ఏంటి?

రీసెంట్ గా వచ్చిన డాకు మహారాజ్ నాకు చాలా ఇష్టం. అది నా ఫేవరెట్ ఫిలిం. అది కేరళలో కూడా అద్భుతంగా ఆడింది. అలాగే అఖండ సినిమా కూడా చూశాను.

మీ కెరీర్ లో ఎక్కువగా మైథలాజికల్ సినిమాలు చేస్తున్నారని అనిపిస్తుంది?

-నాకు అలాంటి సినిమాలు వస్తున్నాయి. ఇది నేను ప్లాన్ చేసింది కాదు. అది సహజంగా జరుగుతోంది.

మీరు చాలా స్పిరిచువల్ అని విన్నాం?

అవునండి. అది చాలా డీప్ సబ్జెక్టు. దాని గురించి మనం ప్రత్యేకంగా ఒక ఇంటర్వ్యూ నే పెట్టాలి.( నవ్వుతూ)

అఖండ2 నిర్మాతల గురించి?

-రామ్ గారు గోపి గారు చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా సపోర్ట్ గా ఉంటారు. ఇంత పెద్ద సినిమాని చేయడం నిర్మాతలు సపోర్ట్ లేకపోతే సాధ్యం కాదు. అలాగే ప్రమోషన్స్ కూడా చాలా అద్భుతంగా చేశారు. దేశవ్యాప్తంగా ప్రమోషన్స్ జరుగుతున్నాయి.

తెలుగు సినిమా ఇండస్ట్రీ మీకు ఎలా అనిపిస్తుంది?

-తెలుగు ప్రేక్షకులు నెక్స్ట్ లెవెల్. వాళ్ళు సినిమాని సెలబ్రేట్ చేసుకునే విధానం అద్భుతం. వాళ్ళు ఫస్ట్ డేని సెలబ్రేట్ చేసుకునే విధానం చూస్తే మనం సక్సెస్ కి ఆడిట్ అయిపోతాం.

మీ నుంచి రాబోతున్న సినిమాలు ఎలా ఉండబోతున్నాయి?

-స్వయంభులో యాక్షన్ క్యారెక్టర్ చేస్తున్నాను. శర్వా నారి నారి నడుమ మురారిలో చాలా మంచి క్యారెక్టర్. అలాగే పూరి గారితో వర్క్ చేయడం బెస్ట్ ఎక్స్పీరియన్స్.

# ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ కు ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. సినిమాకి లాంగ్ రన్ ఉంటుంది. సెకండ్ వీక్ ఇంకా అద్భుతంగా ఉండబోతుంది:

## థాంక్ యూ మీట్ లో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని

**తెలుగు వెలుగు సినిమా**

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ‘ఆంధ్ర కింగ్ తాలూకా’. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషించారు. ఈ చిత్రం నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా థాంక్ యూ మీట్ ని నిర్వహించారు.

థాంక్ యూ మీట్ హీరో రామ్ పోతినేని మాట్లాడుతూ... అందరికీ హాయ్. రివ్యూవర్స్ కి థాంక్స్ చెప్పాలి. చాలా ఏళ్ల తర్వాత చాలా మంచి పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. సినిమా మీ అందరికీ నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది చాలా బ్యూటిఫుల్ సినిమా. ఎక్కువ మంది జనాలు చూడాలనే మైండ్ సెట్ తోనే తీసాం. కొన్ని పరిస్థితుల వల్ల నవంబర్ ఎండ్ లో రిలీజ్ చేయాల్సి వచ్చింది. అయితే మాకు ఆడియన్స్ మీద పూర్తి నమ్మకం ఉంది. ఎప్పుడు చేయనంతగా సినిమాని ప్రమోట్ చేశాం. ఎందుకంటే నాకు అంత పర్సనల్ కలెక్షన్ ఉంది, ఇప్పటివరకు చాలా ఎమోషన్స్ చూసాం. కానీ స్టార్ అండ్ ఫ్యాన్ కు మధ్య ఉన్న ఎమోషన్ చెబుతూ, హ్యూమన్ ఎమోషన్ కూడా టచ్ చేసిన సినిమా ఇది. ఇలాంటి ఎమోషన్ ప్రపంచంలో ఎక్కడా లేదు. మన తెలుగు సినిమాకే సొంతం. ఒక సినిమా చేస్తున్నప్పుడు హిట్టా ఫ్లాపా అనేది అనే భయమేస్తుంది. కానీ ఈ సినిమా చేసినప్పుడు మాత్రం ఇది మంచి సినిమా అని వెంటనే తెలుసుకుంటారా కొంచెం లేటుగా తెలుసుకుంటారా అనేది చూడాలని అనిపించింది. రెగ్యులర్ కమర్షియల్ సినిమా లాగా మొదటి రోజే కొట్టేయాలనే ప్లానింగ్ లో లేము. ఫస్ట్ వీక్ స్లోగా ఉంటుంది, నెమ్మది నెమ్మదిగా పిక్ అప్ అవుతుందని నమ్మకంతో తీసిన సినిమా. ఈ సినిమాని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆడియన్స్ నుంచే రెస్పాన్స్ వస్తుంది. టిఎఫ్ఐ ఫెయిల్ అయ్యిందనే మాట కూడా వినిపిస్తుంది. కానీ నేను నమ్మేదేంటంటే టిఎఫ్ఐ ఎప్పుడు కూడా ఫెయిల్ అవ్వదు. మనం సినిమా లవర్స్ మంచి సినిమాకి గుర్తింపు వస్తూనే ఉంటుంది. సినిమా పదిమంది చూస్తే 9 మందికి నచ్చింది. అన్ సీజన్ వల్ల పదిమంది చూశారు. ఈ సినిమాకి లాంగ్ రన్ ఉంటుంది అని నమ్ముతున్నా. 100 మంది చూస్తే 90మందికి నచ్చుతుందని నమ్మకంతో ఉన్నాం. నవంబర్ అయిపోయింది. ఎక్కువ మందికి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని మా ఉద్దేశం. మరింత మంది వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాం. ఒక హానెస్ట్ సినిమా తీయడానికి ధైర్యాన్ని ఇచ్చిన సినిమా ఇది. వివేక్ మర్విన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో అండర్ కరెంట్ గా అద్భుతమైన మెసేజ్ ఉంది మంచి స్ఫూర్తితో బయటికి వచ్చే కంటెంట్ ఉంది. పదిమందిలో తొమ్మిది మంది అది ఫీలయ్యారు. నాకు సినిమా గురించి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తూనే ఉంది. చాలా మెసేజ్లు వచ్చాయి మహేష్ హానెస్ట్ ఫిలిం మేకర్. తెలుగు సినిమాకి మహేష్ లాంటి ఫిలిం మేకర్స్ కావాలి. భాగ్యశ్రీ గ్లామర్ గా కనిపిస్తూనే అద్భుతమైన పర్ఫామెన్స్ ఇస్తుంది. ప్రమోషన్స్ లో కూడా చాలా సపోర్ట్ చేసింది. ఆంధ్ర కింగ్ తాలూకా మనసుకు చాలా దగ్గరైన సినిమా. సెకండ్ వీక్ అద్భుతంగా ఉండబోతుంది. ఇంకా ఎక్కువ మంది సినిమా చూసి ఒక మంచి అనుభూతిని పొందుతారని నమ్మకం ఉంది. తెలుగు సినిమా లవర్స్ అందరు కూడా ఈ సినిమాకి వచ్చి ఈ ఎమోషన్ ని ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను.

హీరోయిన్ భాగ్యశ్రీ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. అద్భుతమైన సినిమా తీసిన మా టీమ్ అందరికీ థాంక్యూ. మహాలక్ష్మి క్యారెక్టర్ చేసినందుకు చాలా ప్రౌడ్ గా ఫీల్ అవుతున్నాను. అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చాలా గొప్ప రివ్యూలు ఇచ్చారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మేము యుఎస్ థియేటర్స్ విజిట్ చేసాము. ప్రేక్షకుల నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. తప్పకుండా ఈ సినిమాని మరింత మంది చూస్తారని కోరుకుంటున్నాను.

మైత్రి ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఆంధ్ర కింగ్ తాలూకా అందరం కలిసి చాలా ప్రేమించి చేసిన సినిమా. మేము ఏదైతే ఆశించామో అన్ని మాకు వచ్చాయి. సినిమా గురించి మీడియా మిత్రులు చాలా అద్భుతంగా రాశారు. అయితే ప్రశంసలతో పోల్చుకుంటే కలెక్షన్స్ కాస్త తక్కువగానే ఉన్నాయి. అయితే నవంబర్ ఎండ్, అన్ సీజన్లో అన్ని ఫ్యాక్టర్స్ ఉన్నాయి. మేము ముందుగా స్లోగా ఉంటుందని ఊహించాం. ముందే ప్రిపేర్ అయ్యాం. నెక్స్ట్ వీక్ అద్భుతమైన రన్ ఉటుందని నమ్ముతున్నాము. ఇక్కడి నుంచి సెకండ్ ఫేజ్ ప్రమోషన్స్ మొదలు కాబోతున్నాయి. రేపటి నుంచి థియేటర్స్ విజిట్ చేస్తాం. అభిమానుల్ని కలుసుకుంటాం. వినూత్నంగా ఏదైనా ప్లాన్ చేస్తాం. ఎందుకంటే ఈ సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మా సైడ్ నుంచి మా ప్రయత్నం తప్పకుండా చేస్తాం. ఇది చాలా మంచి సినిమా. అందరూ చూడాలని కోరుకుంటున్నాం. మంచి సినిమాని ఆదరిస్తారని బలంగా నమ్ముతున్నాను. మా సైడ్ బ్రహ్మాండంగా ముందుకు తీసుకెళ్తాం. మీడియా నుంచి కూడా కోపరేషన్ ఆశిస్తున్నాం. మా హీరో గారు, హీరోయిన్ భాగ్యశ్రీ గారు ఉపేంద్ర గారు అందరు కూడా బ్రహ్మాండమైన పర్ఫార్మెన్స్ ఇచ్చారు. రామ్ గారు ఈ సినిమాకి ఎంతగానో సపోర్ట్ చేశారు. ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. చాలా ఇన్వాల్వ్ అయి చేశారు. ఇంత అద్భుతమైన మ్యూజిక్ వచ్చిందంటే రీజన్ ఆయనే.




డైరెక్టర్ గారు కూడా అద్భుతమైన రైటింగ్ తో సినిమాని తీశారు. భాగ్యశ్రీ గ్లామర్ తో పాటు అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఉన్న హీరోయిన్. ఈ సినిమాని మేము ఇంకా ముందు ఇంకా అద్భుతంగా ముందుకు తీసుకెళ్లబోతున్నాం. ఇది ఒక మంచి సినిమా. మాక్సిమం నెంబర్ ఆఫ్ ఆడియన్స్ చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ సినిమాకి నార్మల్ టికెట్ రేట్స్ వున్నాయి. అందరూ సినిమాకి వెళ్లి ఎంజాయ్ చేయండి. థాంక్యూ.

డైరెక్టర్ మహేష్ బాబు మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సినిమాకి ప్రేక్షకుల నుంచి మీడియా నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అందరూ సినిమాని చాలా సపోర్ట్ చేస్తున్నారు. సినిమా ఇంకా అద్భుతంగా ముందుకు వెళ్లబోతోంది. రిలీజ్ తర్వాత రామ్ గారు భాగ్యశ్రీ గారిని కలిసాము. చాలా క్రేజీ మూమెంట్స్ ని మిస్ అయిన ఫీలింగ్. ఇక్కడి నుంచి సినిమా చాలా లాంగ్ వెళ్ళబోతుంది. అందరికీ థాంక్యు సో మచ్.

మ్యూజిక్ డైరెక్టర్స్ వివేక్, మర్విన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందాన్నిచ్చింది. సినిమాకి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి. ఈ సినిమా మా మనసుకి ఎంతో దగ్గర అయింది. రామ్ గారితో కలిసి చేసిన జర్నీ చాలా స్పెషల్. మైత్రి మూవీ మేకర్స్ తో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్నిచ్చింది. ఈ సినిమాకి చాలా లాంగ్ రన్ ఉంటుంది. ఈ సినిమాకి ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన అందరికీ థాంక్యూ.